అక్షర కలం
తెలుగు దినపత్రిక
విలేఖరులు కావలెను
తెలంగాణ రాష్ట్రంలో సంచలనంగా దూసుకెళ్తున్న 'అక్షర కలం'తెలుగు దిన పత్రికలో పనిచేయుటకు మండలాల వారిగా, నియోకవర్గాలవారిగా,జిల్లాల వారిగా విలేకరులు, యాడ్స్ ఎగ్గిక్యూటివ్స్ కావలెను.
గమనిక : డిగ్రీ ఉత్తీర్ణులు మరియు వివిధ పత్రికలలో పని చేసిన అనుభవం ఉన్నవారికి ప్రాముఖ్యత కలదు
epaper.aksharakalam.com
aksharakalam@gmail.com
సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ : 93962 18955

epaper. aksharakalam. com
# అక్షర కలం
తెలుగు దినపత్రిక
aksharakalam@gmail.com

AK NEWS 24X7

సంపుటి : 19 సంచిక : 187 | 04-10-2026 ఆదివారం | ఎడిటర్ : పిట్టల రామకృష్ణ | నల్లగొండ | Published from Nalgonda, circulated throughout Telangana state | పేజీలు : 8 వెల : రూ.1.00

# పిల్లల ఆన్‌లైన్ భద్రతకు ప్రత్యేక ఫ్రేమ్‌వర్క్: రేవంత్ రెడ్డి



## ఆన్‌లైన్‌లో పిల్లల సేఫ్టీ.. అధికారులకు సీఎం రేవంత్ రెడ్డి కీలక ఆదేశాలు

### మహిళలు, పిల్లల రక్షణే ప్రభుత్వ ప్రథమ ప్రాధాన్యత అని వెల్లడి

### సైబర్ క్రైమ్‌కు 1930, చైల్డ్ హెల్ప్‌లైన్‌కు 1098 నంబర్లు గుర్తుంచుకోవాలని సూచన

**డిజిటల్ యుగంలో సైబర్ నేరాల నుంచి పిల్లలకు రక్షణ కల్పించేందుకు తెలంగాణ ప్రభుత్వం కీలక చర్యలకు శ్రీకారం చుట్టింది. పిల్లల ఆన్‌లైన్ భద్రత కోసం ఒక సమగ్ర ఫ్రేమ్‌వర్క్‌ను వెంటనే రూపొందించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. హైదరాబాద్‌లో జరిగిన నేషనల్ లీగల్ సర్వీసెస్ అథారిటీ (నల్సా) సౌత్ జోన్ రీజనల్ కాన్ఫరెన్స్‌లో ఆయన ఈ ఆదేశాలు జారీ చేశారు.**

ఆన్‌లైన్‌లో పిల్లలు ఎక్కువ సమయం గడుపుతున్నారని, అక్కడ ఎదురయ్యే ప్రమాదాలపై వారికి సరైన అవగాహన ఉండటం లేదని సీఎం ఆందోళన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో, తెలంగాణ హైకోర్టు, రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థతో సంప్రదింపులు జరిపి ఈ ఫ్రేమ్‌వర్క్‌ను రూపొందించాలని సూచించారు. మహిళలు, పిల్లల సంరక్షణే తమ ప్రభుత్వ ప్రథమ ప్రాధాన్యత అని ఆయన స్పష్టం చేశారు. ఈ ఫ్రేమ్‌వర్క్ ద్వారా న్యాయ సేవలను రాష్ట్రంలోని ప్రతీ గ్రామానికి విస్తరించాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా తల్లిదండ్రులకు సీఎం కీలక సూచనలు చేశారు. పిల్లల ఆన్‌లైన్ కార్యకలాపాలను గమనించేటప్పుడు తీర్పులిచ్చేలా కాకుండా ఆసక్తిగా, స్నేహపూర్వకంగా వ్యవహరించాలని అన్నారు. "క్యూరియస్‌గా ఉండండి, జడ్జ్‌మెంటల్‌గా కాదు" అని ఆయన హితవు పలికారు. సైబర్ క్రైమ్ ఫిర్యాదుల కోసం 1930, చైల్డ్ హెల్ప్‌లైన్ కోసం 1098 నంబర్లను ప్రతి ఒక్కరూ గుర్తుంచుకోవాలని కోరారు. రాష్ట్రంలో ఇప్పటికే భరోసా సెంటర్లు, దేశంలోనే మొదటి చైల్డ్ ఫ్రెండ్లీ కోర్టు, సైబర్‌హర్ యాప్ వంటివి సమర్థంగా పనిచేస్తున్నాయని సీఎం గుర్తుచేశారు.



## టీవీకే అభ్యర్థిపై స్టాలిన్ బాడీషేమింగ్ కామెంట్

టీవీకే ధర్మపురం బైపోల్ అభ్యర్థి సత్యభామపై తమిళనాడు మాజీ సీఎం ఎంకే స్టాలిన్ బాడీషేమింగ్ కామెంట్లు చేశారు. ఆమెను సోమర్‌సాల్ట్ భామా అని విమర్శించారు. ఉపఎన్నిక జరగనున్న ధర్మపురంలో ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన ర్యాలీలో ఆయన మాట్లాడుతూ అధికార టీఎంకేపై పలు ఆరోపణలు చేశారు. ప్రతిపక్ష ఎమ్మెల్యేలను టీఎంకే కొనుగోలు చేస్తోందని, అంతేకాకుండా అన్నాడీఎంకేను చీల్చేందుకూ కుట్రపన్నుతోందని ఆరోపించారు. అలాగే, టీఎంకే అభ్యర్థి సత్యభామపైనా పలు విమర్శలు చేశారు.

2



## జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలి: డీవైఎఫ్ఐ, ఎస్ఎఫ్ఐ

ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ డీవైఎఫ్ఐ, ఎస్ఎఫ్ఐ కార్యకర్తలు ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద ఆందోళన చేపట్టారు. సీఈసీని జైల్లో పెట్టాలని డిమాండ్ చేశారు. ఆయనను జైల్లో పెట్టే వరకూ దేశవ్యాప్తంగా ఆందోళన చేస్తామని హెచ్చరించారు. శుక్రవారం నాటి జంతర్ మంతర్ మార్చ్ లో సుమారు 3 వేల మంది పాల్గొన్నామని డీవైఎఫ్ఐ ఆల్ ఇండియా ప్రెసిడెంట్ రహీమ్, జనరల్ సెక్రటరీ హిమాఘ్నరాజ్ భట్టాచార్య తెలిపారు.

2


2

## దేశవ్యాప్త నిరసనలకు డిజిటల్ వేదిక.. రాహుల్ గాంధీ 'సత్యాగ్రహ'

## ఎల్‌నినో ప్రభావంతో తెలంగాణలో నీటి కొరత: మంత్రి తుమ్మల


2

: ఎల్‌నినో ప్రభావంతో తెలంగాణలో నీటి కొరత ఉందని తెలంగాణ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వ్యాఖ్యానించారు. యాసంగిలో తక్కువ నీటితో పండే పంటల వైపు రైతులు మళ్లాలని సూచించారు. స్వల్పకాలిక.. తక్కువ పెట్టుబడి పంటలను ఎంచుకోవాలని నిర్దేశించారు.


2

## మమత గాయం ఫేక్.. బెంగాల్ సీఎం సంచలన ఆరోపణలు

## ఓట్లు తొలగించి నాలుగోసారి అధికారంలోకి రావాలని యత్నం.. బీజేపీపై వీహెచ్ ఫైర్


2

ఆర్ఎస్ఎస్, బీజేపీకి రిజర్వేషన్లు ఇవ్వాలన్న ఆలోచన లేదని ప్రభుత్వ సలహాదారుడు వీహెచ్ వ్యాఖ్యానించారు. ఈరోజు(శనివారం) మీడియాతో మాట్లాడుతూ.. ఓట్లు తొలగించి నాలుగో సారి అధికారంలోకి రావాలని చూస్తున్నారని ఆరోపించారు. ఎన్డీయే ప్రభుత్వం ఎలక్షన్ కమిషన్‌ను తన గుప్పిట్లో పెట్టుకుందని విమర్శించారు. సీఈసీ జ్ఞానేశ్వర్ కుమార్‌ను అడ్డం పెట్టుకొని ఓట్లు తొలగిస్తున్నారంటూ ఫైర్ అయ్యారు.

## వచ్చే ఎన్నికల్లో పోటీపై మంత్రి ఉత్తమ్ కీలక ప్రకటన

2


## ఆర్టీసీ--మెట్రో కామన్ పాస్‌తో ప్రయాణం మరింత సులభం: డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

2


# టీవీకే అభ్యర్థిపై స్టాలిన్ బాడీషేమింగ్ కామెంట్

ఇంటర్నెట్ డెస్క్:

టీవీకే ధర్మపురం బైపోల్ అభ్యర్థి సత్యభామపై తమిళనాడు మాజీ సీఎం ఎంకే స్టాలిన్ బాడీషేమింగ్ కామెంట్లు చేశారు. ఆమెను సోమర్‌సాల్ట్ భామా అని విమర్శించారు. ఉపఎన్నిక జరగనున్న ధర్మపురంలో ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన ర్యాలీలో ఆయన మాట్లాడుతూ అధికార టీఎంకేపై పలు ఆరోపణలు చేశారు. ప్రతిపక్ష ఎమ్మెల్యేలను టీఎంకే కొనుగోలు చేస్తోందని, అంతేకాకుండా అన్నాడీఎంకేను చీల్చేందుకూ కుట్రపన్నుతోందని ఆరోపించారు. అలాగే, టీఎంకే అభ్యర్థి సత్యభామపైనా పలు విమర్శలు చేశారు. కాగా.. సత్యభామ గత అసెంబ్లీ ఎన్నికల్లో అన్నాడీఎంకే అభ్యర్థిగా ధర్మపురంలో పోటీచేసి గెలిచారు. కొన్ని వారాలకే తన పదవికి రాజీనామా చేసి టీఎంకేలో చేరారు. ఇప్పుడు ఆ స్థానానికి ఉప ఎన్నిక జరగనుంది. టీఎంకే తరపున ఆమె ధర్మపురం అభ్యర్థిగా పోటీచేస్తున్నారు.

## నీతులు చెప్పి అభ్యర్థులను కొంటున్నారు

అవినీతికి పాల్పడబోమని అధికార టీవీకే పార్టీ నేతలు అసెంబ్లీ ఎన్నికలకు ముందు చెప్పారని, ఇప్పుడే వారే ఇతర పార్టీల ఎమ్మెల్యేలను కొంటున్నారని స్టాలిన్ విమర్శించారు. అలా అమ్ముడుపోయిన ఎమ్మెల్యేలలో సత్యభామ కూడా ఉన్నారని ఆయన ఆరోపించారు. ఆమె సూట్‌కేస్ భామ మాత్రమే కాదని, సోమర్‌సాల్ట్ భామ కూడా అని స్టాలిన్ వ్యాఖ్యానించారు. ఆయన వ్యాఖ్యలపై అధికార పార్టీ నేతలు తీవ్రంగా మండిపడుతున్నారు. స్టాలిన్ తన వ్యాఖ్యలను వెనక్కి తీసుకొని క్షమాపణ చెప్పాలని టీవీకే లీడర్, ఆరోగ్య శాఖ మంత్రి అరుణ్ రాజ్ డిమాండ్ చేశారు. మరోవైపు అన్నాడీఎంకే కూడా అధికార పార్టీపై పలు విమర్శలు చేసింది. ప్రతిపక్ష నేతలను అధికార పార్టీ డబ్బులు ఇచ్చి కొంటోందని ఆరోపించింది. అయితే, ఎమ్మెల్యేలను కొన్నట్లు వస్తున్న ఆరోపణలను టీవీకే ఖండించింది. తాము ఎవరినీ కొనలేదని, ఇతర పార్టీల ఎమ్మెల్యేలే తమ పదవులకు రాజీనామా చేసి టీవీకేలో చేరారని పేర్కొంది.

# జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలి: డీవైఎఫ్ఐ, ఎస్ఎఫ్ఐ

ఇంటర్‌నెట్ డెస్క్:

ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ డీవైఎఫ్ఐ, ఎస్ఎఫ్ఐ కార్యకర్తలు ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద ఆందోళన చేపట్టారు. సీఈసీని జైల్లో పెట్టాలని డిమాండ్ చేశారు. ఆయనను జైల్లో పెట్టే వరకూ దేశవ్యాప్తంగా ఆందోళన చేస్తామని హెచ్చరించారు. శుక్రవారం నాటి జంతర్ మంతర్ మార్చ్ లో సుమారు 3 వేల మంది పాల్గొన్నామని డీవైఎఫ్ఐ ఆల్ ఇండియా ప్రెసిడెంట్ రహీమ్, జనరల్ సెక్రటరీ హిమాఘ్నరాజ్ భట్టాచార్య తెలిపారు. ఈ సందర్భంగా తమపై పోలీసులు దాడి చేశారని వారు ఆరోపించారు. పోలీసుల దాడిని ఖండించారు. నిన్నటి ప్రదర్శనలో జంతర్ మంతర్ వద్దకు ప్రదర్శనకారులు వెళ్లకుండా పోలీసులు మెట్రోస్టేషన్లు మూసివేశారని, బారికేడ్లు ఏర్పాటు చేసి వేలాది మంది బలగాలతో ఆందోళనకారులను అడ్డుకున్నారని చెప్పారు. సీపీఎం జాతీయ ప్రధాన కార్యదర్శి ఎంఏ బేబీ, బృందా కారత్, డీవైఎఫ్ఐ, ఎస్ఎఫ్ఐ సహా అన్ని పార్టీల నేతలను అరెస్టు చేశారని పేర్కొన్నారు. ఢిల్లీలో ఇంటర్నెట్ సేవలను నిలిపివేశారని ఆరోపించారు.

## ఈనెల 7, 8న దేశవ్యాప్తంగా కాలేజీల్లో ప్రదర్శనలు

ఈనెల 7, 8వ తేదీల్లో 'ఓటుకు వాయిస్ పేరిట' దేశవ్యాప్తంగా కాలేజీ క్యాంపస్‌లలో భారత ఎన్నికల సంఘానికి వ్యతిరేకంగా రెఫరెండమ్, సాంస్కృతిక నిరసన కార్యక్రమాలను నిర్వహిస్తామని డీవైఎఫ్ఐ ఆల్ ఇండియా ప్రెసిడెంట్ రహీమ్, జనరల్ సెక్రటరీ హిమాఘ్నరాజ్ భట్టాచార్య తెలిపారు. 9న 'గుడ్ బై జ్ఞానేశ్' పిలుపుతో దేశవ్యాప్తంగా ప్రధాన నగరాల్లో నిరసనలు, ఆందోళనలు చేస్తామని వారు తెలిపారు. 10 వ తేదీన జంతర్ మంతర్ వేదికగా శాంతి యుత నిరసన చేపడతామని వెల్లడించారు. సీజేపీ సహా అన్ని పార్టీలు ఆ ఆందోళన కార్యక్రమాల్లో పాల్గొంటాయని చెప్పారు.

# దేశవ్యాప్త నిరసనలకు డిజిటల్ వేదిక.. రాహుల్ గాంధీ 'సత్యాగ్రహ'

ఢిల్లీ,

దేశంలో వివిధ సమస్యలపై ఒంటరిగా పోరాడుతున్న ప్రజల గొంతుకలను ఒకే తాటిపైకి తీసుకువచ్చేందుకు లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ఇవాళ (శనివారం) 'సత్యాగ్రహ'అనే నూతన డిజిటల్ వేదికను ప్రారంభించారు. మహాత్మా గాంధీ 157వ జయంతి ముగిసిన మరుసటి రోజే, ఆయన అహింసాత్మక పోరాట సిద్ధాంతం స్ఫూర్తితో రూపొందించిన ఈ ప్లాట్‌ఫారమ్‌ను ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చారు.

## డిజిటల్ ప్లాట్‌ఫారమ్ ప్రధాన లక్ష్యం

దేశంలోని విభిన్న ప్రాంతాల్లో జరుగుతున్న సమస్యల నిరసనలను, ఉద్యమాలను ఒక ఇంటరాక్టివ్ మ్యాప్ (×త్వతీఖ్షిఅజవ మీఖజా) ద్వారా ఒకే చోట అనుసంధానించడమే ఈ వెబ్‌సైట్ ప్రధాన ఉద్దేశం. ఒకే తరహా సమస్యలపై వేర్వేరు ప్రదేశాల్లో పోరాడుతున్న వ్యక్తులు, సంఘాలు ఒకరినొకరు గుర్తించి మద్దతు తెలుపుకోవడానికి ఇది సహాయపడుతుంది.'దేశంలో సత్యం,



న్యాయం అణచివేతకు గురవుతున్న ప్రతి చోటా ప్రజలకు అండగా నిలవడం ప్రతిపక్ష నాయకుడిగా నా బాధ్యత' అని రాహుల్ గాంధీ తన వీడియో సందేశంలో పేర్కొన్నారు. వీధిపోరాటాల నుంచి పార్లమెంట్ వరకు, అలాగే లేఖల ద్వారా బాధితులకు మద్దతుగా నిలుస్తానని ఆయన హామీ ఇచ్చారు.

# పిల్లలకు తల్లిదండ్రులు ప్రేమగా అవగాహన కల్పించాలి

'పిల్లలు, మహిళల భద్రత పట్ల రాష్ట్రప్రభుత్వం కట్టుదిట్టమైన చర్యలు

దేశంలోనే తొలి చైల్డ్ ఫ్రెండ్లీ కోర్టును హైదరాబాద్‌లో ఏర్పాటు చేశాం

3,000 మందికి పైగా చైల్డ్ ప్రొటెక్షన్ అధికారులకు శిక్షణ

బాధిత పిల్లలకు అన్నీ రకాలుగా ప్రభుత్వం అండ

తల్లిదండ్రులు, న్యాయశాఖ, ప్రభుత్వం కలిసి పనిచేయాలి'

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

హైదరాబాద్,

హైదరాబాద్‌లో నల్సా సౌత్ జోన్ రీజినల్ కాన్ఫరెన్స్‌లో సీఎం రేవంత్ రెడ్డి పిల్లల సైబర్ భద్రతపై మాట్లాడారు. 'మనం పెద్దవాళ్లం ఏది మంచో.. ఏది చెడో.. ఏది నిజమో.. ఏది అబద్దమో తెలుసుకోగలం. కానీ పిల్లలు అలా కాదు. వారికి లోకంతీరు తెలియదు. పిల్లలు సైబర్ నేరగాళ్ల బారిన పడుతున్నారు. వాళ్లు భయంతో ఎవరికీ చెప్పలేకపోతున్నారు.



ఇలాంటి సందర్భాల్లో తల్లిదండ్రులు పాత్ర ప్రముఖమైనది. ముందుగా పిల్లలతో కాస్త మాట్లాడండి. వారి గురించి తెలుసుకోండి. అలా అని వారు చేసే పొరపాట్లపై కోప్పడకూడదు. వారికి నెమ్మదిగా ప్రేమతో అవగాహన కల్పించండి. అవసరమైనప్పుడు సైబర్ నేరాల కోసం -- 1930, చైల్డ్ హెల్ప్‌లైన్ కోసం -- 1098 నెంబర్లను సంప్రదించండి' అని ముఖ్యమంత్రి సూచించారు. 'పిల్లలు, మహిళల భద్రత పట్ల రాష్ట్రప్రభుత్వం కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటోంది. దేశంలోనే తొలి చైల్డ్ ఫ్రెండ్లీ కోర్టును హైదరాబాద్‌లో ఏర్పాటు చేశాం. పోలీసులు, భరోసా కేంద్రాలు, చైల్డ్ ప్రొటెక్షన్ యూనిట్లు, చైల్డ్ వెల్ఫేర్ కమిటీలు, ప్రత్యేక కోర్టులు, న్యాయ సేవా సంస్థలు, విమెన్ సేఫ్టీ వింగ్ ఆధ్వర్యంలో ాాఎజు-భరోసా సైబర్ ల్యాబ్‌లు.. ఇలా మన దగ్గర అనేక వ్యవస్థలు ఉన్నాయి. ఈ వ్యవస్థలన్నీ సమన్వయంతో పనిచేయాలి. అంతేకాకుండా.. పాఠశాల విద్యాశాఖతో అవగాహన ఒప్పందం(మీఖ) కుదుర్చుకుంది. దీంతో ఉపాధ్యాయులు పిల్లలకు వారి చట్టపరమైన హక్కులపై అవగాహన కల్పిస్తున్నారు. ఇప్పటివరకు 3,000 మందికి పైగా చైల్డ్ ప్రొటెక్షన్ అధికారులకు శిక్షణ ఇచ్చాం. బాధిత పిల్లలకు అన్నీ రకాలుగా ప్రభుత్వం అండగా ఉంటుంది. ఆర్థిక సహాయం నుంచి ప్రభుత్వ పాఠశాలలో ప్రవేశం కల్పించడం వరకు అవసరమైన చర్యలు తీసుకుంటున్నాం. పిల్లలను రక్షించేందుకు తల్లిదండ్రులు, న్యాయశాఖ, ప్రభుత్వం కలిసి పనిచేయాలి' అని ముఖ్యమంత్రి రేవంత్ పిలుపునిచ్చారు.

# మమత గాయం ఫేక్.. బెంగాల్ సీఎం సంచలన ఆరోపణలు

ఇంటర్నెట్ డెస్క్:

తృణమూల్ కాంగ్రెస్ అధినేత్రి మమతా బెనర్జీకి 2021లో తగిలిన గాయం నకిలీదంటూ పశ్చిమ బెంగాల్ సీఎం సువేందు అధికారి సంచలన ఆరోపణలు చేశారు. "ఆమె గాయానికి సంబంధించిన ఎక్స్‌రే రిపోర్ట్స్ నా దగ్గర ఉన్నాయి. ఆ రిపోర్ట్స్‌లో 'ఫ్రాక్చర్ లేదు' అని స్పష్టంగా ఉంది" అని ఆయన పేర్కొన్నారు. నిన్న (శుక్రవారం) నందిగ్రామ్‌లో బీజేపీ అభ్యర్థి హసిరాణి తరఫున ప్రచారం చేస్తున్న సమయంలో సువేందు అధికారి ఈ వ్యాఖ్యలు చేశారు. 2021 అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో బెంగాల్ మాజీ ముఖ్యమంత్రి మమత గాయపడిన ఘటనను ఆయన గుర్తుచేశారు. కార్ డోర్‌లో కాలు ఇరుక్కుపోయి ఆమెకు స్వల్ప గాయమైందని అన్నారు. అయితే ఆ చిన్న గాయాన్ని మమత పెద్దది చేసి చూపించారని ఆరోపించారు. 2021, మార్చి 10న నందిగ్రామ్‌లో ఎన్నికల ప్రచారం చేస్తూ మమతా బెనర్జీ గాయపడ్డారు. తోపులాట కారణంగా తన కాలు కారు తలుపులో ఇరుక్కుపోయిందని ఆమె తెలిపారు. అనంతరం మమతను అధికారులు ఎస్ఎస్‌కేఎమ్ అనే ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పరిశీలించిన డాక్టర్లు.. ఆమెకు తీవ్రగాయాలయ్యాయని అప్పట్లో వెల్లడించారు. తరువాత డిశ్చార్జ్ అయిన మమతా బెనర్జీ వీల్‌చైర్‌లోనే ఎన్నికల ప్రచారం కొనసాగించారు. కాగా ఎస్ఎస్‌కేఎమ్ ఆసుపత్రికి వెళ్లి మమత గాయాల రిపోర్ట్ చూశానని, అందులో డాక్టర్లు 'ఫ్రాక్చర్ లేదు' అని రాశారని సీఎం సువేందు అధికారి ప్రస్తుతం ఆరోపిస్తున్నారు.

# ఓట్లు తొలగించి నాలుగోసారి అధికారంలోకి రావాలని యత్నం.. బీజేపీపై వీహెచ్ ఫైర్

హైదరాబాద్,

ఆర్ఎస్ఎస్, బీజేపీకి రిజర్వేషన్లు ఇవ్వాలన్న ఆలోచన లేదని ప్రభుత్వ సలహాదారుడు వీహెచ్ వ్యాఖ్యానించారు. ఈరోజు(శనివారం) మీడియాతో మాట్లాడుతూ.. ఓట్లు తొలగించి నాలుగో సారి అధికారంలోకి రావాలని చూస్తున్నారని ఆరోపించారు. ఎన్డీయే ప్రభుత్వం ఎలక్షన్ కమిషన్‌ను తన గుప్పిట్లో పెట్టుకుందని విమర్శించారు. సీఈసీ జ్ఞానేశ్వర్ కుమార్‌ను అడ్డం పెట్టుకొని ఓట్లు తొలగిస్తున్నారంటూ ఫైర్ అయ్యారు. అంబేడ్కర్ రాసిన రాజ్యాంగాన్ని తుంగలో తొక్కి, కొత్త రాజ్యాంగాన్ని అమలు చేయాలని చూస్తున్నారని అన్నారు. సెన్సెస్ జరుగుతున్నా కూడా ఓబీసీల ఊసే లేదని మండిపడ్డారు. కర్నాటకలో 15వేల ఓట్లు ఎందుకు తీసివేశారో జవాబు చెప్పలేదన్నారు. రేపు(ఆదివారం) ఓబీసీ చైర్మన్ వీర్లపల్లి శంకర్ ఆధ్వర్యంలో శంషాబాద్‌లో సభ నిర్వహిస్తున్నట్లు వీహెచ్ తెలిపారు. సభకు అందరూ జిల్లా అధ్యక్షులు, ఎమ్మెల్యేలు వస్తున్నారని.. రేపటి సభ తర్వాత రాష్ట్రం అంత తిరుగనున్నట్లు ప్రకటించారు. ఓబీసీ గర్జన ఢిల్లీలో చూపించాలన్నారు. 'ఇది మనకు చివరి అవకాశం. మనం అందరం యుద్ధం చేయాలి. అప్పుడే మనకు న్యాయం జరుగుతుంది. లేదంటే మన పిల్లలకు భవిష్యత్తు లేదు' అని అన్నారు. రాహుల్ గాంధీ నాయకత్వాన్ని బలపర్చాలని చెప్పుకొచ్చారు. సెన్సెస్‌లో కేంద్రం ఓబీసీల కాలం చేర్చే వరకు పోరాటాన్ని కొనసాగించాలని వీహెచ్ పిలుపునిచ్చారు.

# వచ్చే ఎన్నికల్లో పోటీపై మంత్రి ఉత్తమ్ కీలక ప్రకటన

హైదరాబాద్,

వచ్చే ఎన్నికల్లో పోటీపై తెలంగాణ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కీలక ప్రకటన చేశారు. డీ లిమిటెషన్ జరిగితే తుంగతుర్తిలో పోటీ చేస్తారనే ప్రచారాన్ని ఆయన ఖండించారు. హైదరాబాద్‌లో మీడియాతో మంత్రి ఉత్తమ్ ఈరోజు (శనివారం) చిట్‌చాట్ చేశారు. హుజూర్‌నగర్ నుంచే రాబోయే ఎన్నికల్లో పోటీ చేస్తానని స్పష్టం చేశారు. ఈ విషయంలో సోషల్ మీడియా ప్రచారాన్ని నమ్మొద్దని అన్నారు. తుంగతుర్తిలోని తాను పుట్టిన స్వగ్రామం తాటిపాములలో అభివృద్ధి పనులను పూర్తి చేస్తున్నట్లు మంత్రి వివరించారు. కాళేశ్వరం ప్రాజెక్టు మూడు బ్యారేజీల్లో మొత్తం డిజైన్ సమస్య అయితే ప్రభుత్వమే ఖర్చు భరిస్తుందని తేల్చిచెప్పారు. నిర్మాణ సంస్థల పరిధిలో ఏదైనా సమస్యలు ఉంటే వాళ్లే నిధులు ఖర్చు చేస్తారని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు.

# ఎల్‌నినో ప్రభావంతో తెలంగాణలో నీటి కొరత: మంత్రి తుమ్మల

హైదరాబాద్,

: ఎల్‌నినో ప్రభావంతో తెలంగాణలో నీటి కొరత ఉందని తెలంగాణ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వ్యాఖ్యానించారు. యాసంగిలో తక్కువ నీటితో పండే పంటల వైపు రైతులు మళ్లాలని సూచించారు. స్వల్పకాలిక.. తక్కువ పెట్టుబడి పంటలను ఎంచుకోవాలని నిర్దేశించారు. ఈరోజు (శనివారం) సచివాలయంలో మీడియాతో మంత్రి తుమ్మల మాట్లాడారు. పప్పుధాన్యాలు, నూనెగింజల సాగును అన్నదాతలు ప్రోత్సహించాలని పేర్కొన్నారు. రైతు నేస్తం 109వ ఎపిసోడ్‌లో రబీ విత్తన పంపిణీని ప్రారంభిస్తామని చెప్పుకొచ్చారు. చీఖీావీ, చీవీజుూ-ూా పథకాల కింద విత్తనాలను పంపిణీ చేస్తునట్లు వెల్లడించారు. ఆయా ప్రాజెక్టుల్లో నీటి నిల్వల ఆధారంగా సాగునీటి ప్రణాళిక రచిస్తున్నట్లు తెలిపారు. జిల్లా కలెక్టర్ల ఆధ్వర్యంలో నీటి పారుదల ప్రణాళిక అమలు చేయాలని సూచించారు.

### పంటలకు స్ప్రింక్లర్లను సబ్సిడీపై అందించేందుకు చర్యలు...

మార్కెట్ డిమాండ్‌కు అనుగుణంగా ప్రత్యామ్నాయ పంటలను రైతన్నలు ఎంచుకోవాలని మంత్రి తుమ్మల దిశానిర్దేశం చేశారు. వేరుశనగలో నూతన విత్తన రకాలను అభివృద్ధి చేయాలని చెప్పుకొచ్చారు. ఇతర పంటలకు స్ప్రింక్లర్లను సబ్సిడీపై అందించేందుకు చర్యలు చేపడుతున్నట్లు వివరించారు. ఆయిల్‌పామ్ గెలలను వేగంగా ఫ్యాక్టరీలకు తరలించేలా చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. అన్నదాతలకు చెల్లింపులను త్వరితగతిన జరిగేలా చూస్తామని మాటిచ్చారు. నూనెగింజల విత్తనాల కోసం రూ.49.35 కోట్లను కేటాయించినట్లు వెల్లడించారు. రాష్ట్రానికి ఇప్పటికే రూ.34.55 కోట్లు విడుదల చేసినట్లు చెప్పారు. 52,425 ఎకరాలకు 29,375 క్వింటాళ్ల విత్తనాలను ధ్రువీకరించినట్లు తెలిపారు.

### కొన్ని రకాల విత్తనాలకు వందశాతం సబ్సిడీ..

రూ.36.76 కోట్ల సబ్సిడీతో నూనెగింజల విత్తనాలను పంపిణీ చేస్తామని మంత్రి తుమ్మల అన్నారు. వేరుశనగ, కుసుమ, పొద్దుతిరుగుడు, నువ్వుల విత్తనాలను పంపిణీ చేస్తామని వివరించారు. పప్పుధాన్యాల కోసం రూ.34.60 కోట్లు కేటాయించినట్లు వెల్లడించారు. 21 జిల్లాల్లో 29,008 క్వింటాళ్ల పప్పుధాన్యాల విత్తనాలను పంపిణీ చేస్తామని అన్నారు. శనగ, మినుము, పెసర విత్తనాలు సబ్సిడీపై పంపిణీ చేస్తామని చెప్పారు. విత్తనాలకు 50 నుంచి 75 శాతం వరకు సబ్సిడీ ఇస్తున్నట్లు తెలిపారు. కొన్ని రకాల విత్తనాలకు వందశాతం సబ్సిడీ ఇస్తున్నట్లు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పేర్కొన్నారు.

# ఆర్టీసీ--మెట్రో కామన్ పాస్‌తో ప్రయాణం మరింత సులభం: డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

హైదరాబాద్,

ఆర్టీసీ--మెట్రో కామన్ పాస్‌తో నగర ప్రయాణం మరింత సులభంగా మారుతుందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. బేగంపేట నుంచి జూబ్లీహిల్స్ చెక్‌పోస్ట్ వరకు ఆయన బృందంతో కలిసి కామన్ పాస్ ద్వారా ప్రయాణించి.. ప్రయాణికులకు అందుతున్న సౌకర్యాలను స్వయంగా పరిశీలించారు. మెట్రోలో ప్రయాణించిన అనంతరం ఆర్టీసీ బస్సు సేవలను వినియోగించుకునేలా ఒకే పాస్ విధానం అందుబాటులోకి రావడం వల్ల ప్రయాణికులకు సమయం, శ్రమ ఆదా అవుతుందని తెలిపారు. మెట్రో దిగిన తర్వాత బస్సు కోసం ప్రయాణికులు ఇక అయోమయానికి గురికావాల్సిన అవసరం ఉండదని పేర్కొన్నారు. ఇంటి నుంచి గమ్యస్థానం వరకు ప్రజలకు సులభమైన.. సౌకర్యవంతమైన ప్రయాణాన్ని అందించడమే ప్రభుత్వ లక్ష్యమని భట్టి విక్రమార్క తెలిపారు. మెట్రో ప్రయాణికులకు చివరి గమ్యస్థానం వరకూ చేరుకునేలా ఆర్టీసీ బస్సులను తొలి కనెక్టివిటీగా మరింత విస్తరిస్తామని చెప్పారు. భవిష్యత్‌లో మెట్రో, ఆర్టీసీతో పాటు ఆటోలు, ఊబర్ వంటి సేవలను కూడా అనుసంధానించే దిశగా ఆలోచిస్తున్నామని, 'లాస్ట్ మైల్ కనెక్టివిటీ'ని బలోపేతం చేస్తామని వెల్లడించారు. ప్రజా రవాణా వ్యవస్థను సమగ్రంగా అనుసంధానం చేసేందుకు తీసుకొచ్చిన కామన్ పాస్ విధానాన్ని అందుబాటులోకి తెచ్చిన సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రి పొన్నం ప్రభాకర్‌కు భట్టి కృతజ్ఞతలు తెలిపారు.

# రెండు పార్టీల్లో ముగ్గురు ఆశావహులు.. టికెట్ ఎవరికి?

## తెలంగాణ పోలీస్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ మీట్‌లో ప్రతిభ కనబరిచిన పోలీసు సిబ్బందిని అభినంధించిన పోలీస్ కమిషనర్



**అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:**

సెప్టెంబర్ 28 నుంచి అక్టోబర్ 01, 2026 వరకు హైదరాబాద్‌లోని తెలంగాణ స్టేట్ పోలీస్ అకాడమీ ( టీఎస్ పి ఏ) లో నిర్వహించిన తెలంగాణ స్టేట్ 5 వ పోలీస్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ మీట్--2026లో షటిల్ బ్యాడ్మింటన్, లాన్ టెన్నిస్ (గెజిటెడ్ ఆఫీసర్ క్యాటగిరిలో) తదితర క్రీడా పోటీల్లో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో విజేతలుగా నిలిచి బంగారు, వెండి, కాస్యం పతకాలతో ఖమ్మం పోలీస్ కమిషనరేట్‌కు గుర్తింపు తీసుకొచ్చినఅడిషనల్ డీసీపీ లు కుమారస్వామి, విజయబాబు, హెడ్ కానిస్టేబుల్ బి. దాసు, కానిస్టేబుల్ యండి. ఫైయాజ్ ను పోలీస్ కమిషనర్ సునీల్ దత్ అభినందించారు. క్రీడల్లో ప్రతిభ కనబరచడం ద్వారా పోలీస్ శాఖకు మంచి పేరు తీసుకురావడం అభినందనీయమని కమిషనర్ పేర్కొన్నారు. విధి నిర్వహణతో పాటు క్రీడలపై ఆసక్తిని పెంపొందించుకోవడం ద్వారా శారీరక దారుఢ్యం, మానసిక ఉల్లాసం, క్రమశిక్షణ పెంపొందుతాయని తెలిపారు.భవిష్యత్తులోనూ క్రీడా పోటీల్లో పాల్గొని మరిన్ని విజయాలు సాధించాలని పోలీసు సిబ్బందికి పోలీస్ కమిషనర్ ఆకాంక్షించారు.

## మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ జానీ గార్మి వేడుకలకు ముఖ్య అతిథులుగా మువ్వ విజయబాబు, కోరం లక్ష్మీ



**అక్షర కలం ఇల్లందు ప్రతినిధి :-**

ఇల్లందు మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ జానీ ఆధ్వర్యంలో గార్మి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర ఇరిగేషన్ డెవలప్‌మెంట్ చైర్మన్ మువ్వ విజయబాబు , ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య సతీమణి కోరం లక్ష్మీ ముఖ్య అతిథులుగా హాజరై ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్థానిక16 వ కౌన్సిలర్ ఉల్లింగ విజయలక్ష్మి సతీష్ కార్యక్రమంలో పాల్గొని, అతిథులకు స్వాగతం పలికారు. అనంతరం ముఖ్య అతిథులతో కలిసి గార్మి వేడుకల్లో పాల్గొని, ప్రజల మధ్య శాంతి, సౌభ్రాతృత్వం, ఐక్యత మరింత బలోపేతం కావాలని ఆకాంక్షించారు. తహసీల్దార్ కాసిం, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు బొల్ల సూర్యం , కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకురాలు మడుగు వెంకటలక్ష్మి , కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఇమామ్,కార్యకర్తలు, మున్సిపల్ కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు, పట్టణ ప్రజలు, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

## చిన్నారుల కలలకు రెక్కలిచ్చిన త్రివేణి ప్రొఫెషనల్ డే

-- వివిధ వృత్తులపై అవగాహన కల్పించిన హౌస్ యాక్టివిటీ



**అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి :**

ఖమ్మం, విద్యార్థులకు వివిధ వృత్తులపై అవగాహన కల్పించేందుకు త్రివేణి పాఠశాలలో ప్రొఫెషనల్ డే నిర్వహించారు. విద్యార్థులు డాక్టర్, చెఫ్, శాస్త్రవేత్త, న్యాయవాది, పోలీస్ అధికారి, సైనికుడు, ఉపాధ్యాయుడు తదితర వేషధారణలతో పాల్గొని ఆయా వృత్తుల ప్రాధాన్యతను వివరించారు. డైరెక్టర్ డా. గొల్లపూడి వీరేంద్ర చౌదరి మాట్లాడుతూ, చిన్న వయసులోనే వృత్తులపై అవగాహన కల్పించడం భవిష్యత్ లక్ష్యాలకు దోహదపడుతుందని అన్నారు. ప్రిన్సిపాల్ శ్రీ రాజేంద్ర ప్రసాద్ మాట్లాడుతూ, ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం, సృజనాత్మకతను పెంపొందిస్తాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో సి.ఆర్.ఓ కాట్రగడ్డ మురళికృష్ణ, వైస్ ప్రిన్సిపల్స్ స్వప్న, ముస్తఫా, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## మైతాపూర్ లో ఘనంగా పోషణ మాస వేడుకలు

**రాయికల్ అక్టోబర్ 3( అక్షర కలం):**

రాయికల్ మండలంలోని మైతాపూర్ గ్రామంలో మైతాపూర్ 2 అంగన్వాడి సెంటర్లో శనివారం రోజున పోషణ మాస వేడుక నిర్వహించారు. ఇందులో భాగంగా పిల్లలకు అన్నప్రాసన నిర్వహించడం జరిగింది.. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గ్రామ సర్పంచ్ తలారి నాగమణి ఒ రాజేష్ హాజరైనారు.. ఈ సందర్భంగా సర్పంచ్ నాగమణి మాట్లాడుతూ మూడు సంవత్సరాల పిల్లలను అంగన్వాడి సెంటర్ కు పంపించాలని, పోషకాహార విలువల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ దొంగ ప్రణయ్, గ్రామ కార్యదర్శి మహేష్, జిపిఓ శ్రీనివాస్, వార్డు సభ్యులు, అంగన్వాడీ టీచర్స్ మమత, పద్మలత, శాంత, స్రవంతి ఆయా రోజా ఆశ వర్కర్స్ గంగానర్సు, శంకరమ్మ, మమత, తులసి, గర్భిణీలు, చిన్నపిల్లల తల్లులు, పాల్గొన్నారు.



## రెండు పార్టీలు.. ముగ్గురు నేతలు.. 2029పై ఇప్పటి నుంచే ఆసక్తికర చర్చ

**గద్వాల్ టౌన్ అక్షరకలం:**

జోగులాంబ గద్వాల నియోజకవర్గంలో 2029 అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించి ఇప్పటి నుంచే రాజకీయ సమీకరణాలపై చర్చ మొదలైంది. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీల్లో ప్రధానంగా బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి, సరిత తిరుపతయ్య, బసు హనుమంతునాయుడు పేర్లు రాజకీయ వర్గాల్లో వినిపిస్తున్నాయి. అయితే 2029 నాటికి ఎవరు ఏ పార్టీలో ఉంటారు? ఎవరికి టికెట్ దక్కుతుంది? అన్నది ప్రస్తుతం స్పష్టత లేని అంశంగానే ఉంది.

**కాంగ్రెస్‌లో కృష్ణమోహన్‌రెడ్డి--సరిత మధ్య పోటీ?**

బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి గద్వాల నియోజకవర్గం నుంచి రెండుసార్లు బీఆర్ఎస్ తరఫున ఎమ్మెల్యేగా గెలుపొందారు. అనంతరం కాంగ్రెస్ పార్టీతో ఆయన రాజకీయంగా అనుసంధానమయ్యారనే చర్చలు కొనసాగుతున్నప్పటికీ, ఆయన కాంగ్రెస్‌లో అధికారికంగా చేరినట్లు స్పష్టమైన ప్రకటన లేకపోవడం గమనార్హం.ఒకవేళ భవిష్యత్తులో కాంగ్రెస్ పార్టీ నుంచి కృష్ణమోహన్‌రెడ్డికి ఎమ్మెల్యే టికెట్ దక్కితే, ప్రస్తుతం కాంగ్రెస్‌లో కొనసాగుతున్న సరిత తిరుపతయ్య రాజకీయంగా ఎలాంటి నిర్ణయం తీసుకుంటారన్నది ఆసక్తికరంగా మారనుంది.సరిత తిరుపతయ్య గతంలో బీఆర్ఎస్‌లో పనిచేసి 2019లో జడ్పీ చైర్మన్‌గా బాధ్యతలు చేపట్టారు. 2024 ఎన్నికల సమయంలో బీఆర్ఎస్‌ను వీడి కాంగ్రెస్‌లో చేరి గద్వాల నుంచి పోటీ చేసినప్పటికీ విజయం సాధించలేకపోయారు. అనంతరం కాంగ్రెస్‌లోనే కొనసాగుతున్నారు.అయితే భవిష్యత్తులో కాంగ్రెస్ టికెట్ దక్కకపోతే ఆమె మళ్లీ బీఆర్ఎస్ వైపు వెళ్లే అవకాశం ఉందనే చర్చలు రాజకీయ వర్గాల్లో వినిపిస్తున్నాయి. అయితే దీనిపై సరిత తిరుపతయ్య నుంచి అధికారికంగా ఎలాంటి ప్రకటన వెలువడలేదు.








**బీఆర్ఎస్‌లో బసు హనుమంతునాయుడి ఆశలు**

మరోవైపు బీఆర్ఎస్‌లో బసు హనుమంతునాయుడు కీలకంగా పనిచేస్తూ వస్తున్నారని ఆయన అనుచరులు చెబుతున్నారు. కృష్ణమోహన్‌రెడ్డి బీఆర్ఎస్‌లో ఉన్న సమయంలో ఆయనకు రాజకీయంగా సహకరించిన హనుమంతునాయుడు, అనంతరం కృష్ణమోహన్‌రెడ్డి కాంగ్రెస్ వైపు వెళ్లిన తర్వాత నియోజకవర్గంలో బీఆర్ఎస్ కార్యకలాపాలను కొనసాగించేందుకు కృషి చేశారని పార్టీ వర్గాలు పేర్కొంటున్నాయి.దీంతో నియోజకవర్గంలో బీఆర్ఎస్ అంటే బసు హనుమంతునాయుడు అనే స్థాయిలో తనకంటూ ఒక రాజకీయ గుర్తింపు ఏర్పరుచుకున్నారని ఆయన వర్గాలు చెబుతున్నాయి. ముఖ్యంగా అధికార కాంగ్రెస్‌పై విమర్శలు చేస్తూ పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటున్న ఆయనకు 2029లో బీఆర్ఎస్ టికెట్ దక్కుతుందా? అన్నది ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది.

**ఒకవేళ సరిత బీఆర్ఎస్‌లోకి వస్తే?**

ఒకవేళ కాంగ్రెస్‌లో టికెట్ దక్కక సరిత తిరుపతయ్య బీఆర్ఎస్‌లోకి తిరిగి వస్తే ఆ పార్టీ టికెట్ విషయంలో సమీకరణాలు మరింత ఆసక్తికరంగా మారే అవకాశం ఉంది. ఇప్పటికే నియోజకవర్గంలో పార్టీని కొనసాగిస్తూ వస్తున్న బసు హనుమంతునాయుడు ఉండగా, గతంలో బీఆర్ఎస్‌లో పనిచేసిన సరిత తిరుపతయ్య తిరిగి వస్తే టికెట్ కోసం ఇద్దరి మధ్య పోటీ ఏర్పడే అవకాశంపై రాజకీయ వర్గాల్లో చర్చ జరుగుతోంది.

**చివరికి టికెట్ ఎవరిది?**

కాంగ్రెస్‌లో కృష్ణమోహన్‌రెడ్డి, సరిత తిరుపతయ్య మధ్య టికెట్ సమీకరణాలు ఎలా మారతాయి? బీఆర్ఎస్‌లో బసు హనుమంతునాయుడికి అవకాశం దక్కుతుందా? సరిత తిరిగి బీఆర్ఎస్‌లోకి వస్తే పరిస్థితి ఎలా మారుతుంది? టికెట్ దక్కని నేతలు స్వతంత్రంగా బరిలోకి దిగుతారా? అన్న ప్రశ్నలకు ప్రస్తుతం సమాధానం లేదు.ఎన్నికలకు ఇంకా సమయం ఉండటంతో రాజకీయ పరిణామాలు ఎటువైపు మలుపుతిరుగుతాయో చెప్పడం కష్టం. చివరకు పార్టీల అధిష్ఠానాలు తీసుకునే నిర్ణయాలు, నేతల రాజకీయ అడుగులు, నియోజకవర్గ ప్రజల తీర్పే ఈ ముగ్గురు నేతల రాజకీయ భవిష్యత్తును నిర్ణయించనున్నాయి. 2029 అసెంబ్లీ ఎన్నికల నాటికి ఈ రాజకీయ సమీకరణాలకు ఎలాంటి ముగింపు లభిస్తుందో వేచి చూడాల్సిందే.

## ఆర్టీఏలో పెండింగ్ ఆర్సీ, డీఎల్ కార్డులు లేవు.. 7 పనిదినాల్లో ఇంటికే స్పీడ్ పోస్టు ద్వారా పంపిణీ

**వాహనదారులు కార్డులు రాకపోతే సమీప పోస్టాఫీసును సంప్రదించాలి.. వాహనాల అమ్మకం తర్వాత యాజమాన్య బదిలీ తప్పనిసరి: జిల్లా రవాణా శాఖ అధికారి శంకర్ నాయక్**

**అక్షర కలం/ మహబూబాబాద్ ప్రతినిధి:**

మహబూబాబాద్ జిల్లా రవాణా శాఖ కార్యాలయం ప్రజలకు వేగవంతమైన సేవలు అందించడమే లక్ష్యంగా పనిచేస్తోందని జిల్లా రవాణా శాఖ అధికారి శంకర్ నాయక్ తెలిపారు. "స్పీడీ డిస్పోజ్, ఎర్లీ డిస్పాచ్" (త్వరిత పరిష్కారం.. ముందస్తు పంపిణీ) అనే నినాదంతో కార్యాలయంలోని ప్రతి సేవకు నిర్దిష్ట కాలపరిమితిని నిర్ణయించి అమలు చేస్తున్నట్లు వెల్లడించారు.

**ఏడు పనిదినాల్లో ఆర్సీ, డీఎల్ కార్డులు**

చాలామంది వాహన యజమానులు తమకు ఆర్సీ, డ్రైవింగ్ లైసెన్స్ కార్డులు అందలేదని కార్యాలయానికి వస్తున్నారని శంకర్ నాయక్ తెలిపారు. అయితే మహబూబాబాద్ జిల్లా రవాణా శాఖ కార్యాలయంలో ఎలాంటి పెండింగ్ ఆర్సీ, డీఎల్ కార్డులు లేవని స్పష్టం చేశారు. డ్రైవింగ్ లైసెన్స్ పరీక్ష జరిగిన రోజు నుంచి ఏడు పనిదినాల్లోగా కార్డులు అందకపోతే సమీప పోస్టాఫీసును సంప్రదించాలని సూచించారు. ప్రతి ఆర్సీ, డీఎల్ కార్డును స్పీడ్ పోస్టు ద్వారా ఆధార్‌లో నమోదైన చిరునామాకు పంపిస్తున్నట్లు తెలిపారు. ఏడు పనిదినాల తర్వాత కూడా కార్డు అందకపోతే వెంటనే మహబూబాబాద్ జిల్లా రవాణా శాఖ



కార్యాలయ అధికారులను నేరుగా సంప్రదించాలని వాహనదారులకు సూచించారు.

**ప్రతి సేవకు నిర్దిష్ట కాలపరిమితి**

రవాణా శాఖ కార్యాలయంలో అందించే సేవలకు నిర్ణయించిన కాలపరిమితిని ఈ విధంగా వివరించారు. 1ల. ఎల్‌ఎల్‌ఆర్: దరఖాస్తు ప్రక్రియకు ఒక గంటలో సేవలు అందించేలా చర్యలు.

2ల. డీఎల్, ఆర్సీ: ఏడు పనిదినాల్లో స్పీడ్ పోస్టు ద్వారా నేరుగా ఇంటికి పంపిణీ.

3ల. కమర్షియల్ వాహనాల ఆర్సీ, పర్మిట్, ఎఫ్‌సీ: అదే రోజు డెలివరీ.

కమర్షియల్ వాహనాలకు సంబంధించిన పత్రాల కోసం వాహనదారులు కార్యాలయంలో పెండింగ్ ఉందని ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, నిర్ణీత ప్రక్రియ పూర్తయిన తర్వాత అదే రోజు పత్రాలు పొందేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.

**వాహనం అమ్మిన వెంటనే యాజమాన్య బదిలీ చేయించుకోవాలి**

వాహనాల విక్రయానికి సంబంధించి కూడా వాహనదారులకు శంకర్ నాయక్ కీలక సూచనలు చేశారు. చాలామంది తమ కార్లను విక్రయించినప్పటికీ, యాజమాన్య బదిలీ చేయించుకోకపోవడంతో ప్రభుత్వ రికార్డుల్లో వాహనాలు ఇప్పటికీ తమ పేరుపైనే ఉన్నట్లు చూపిస్తున్నాయని తెలిపారు. ముఖ్యంగా పింఛన్ కోసం దరఖాస్తు చేసుకునే సమయంలో తమ పేరుపై కారు ఉన్నట్లు చూపిస్తోందని కొందరు కార్యాలయాన్ని సంప్రదిస్తున్నారని వివరించారు. వాహనాన్ని విక్రయించిన యజమానులు కొనుగోలుదారుడి పేరుపై యాజమాన్య బదిలీ జరిగేలా స్వయంగా దగ్గరుండి ప్రక్రియను పూర్తి చేయించాలని సూచించారు. అలా చేయకపోతే ప్రభుత్వ రికార్డుల్లో వాహనం పాత యజమాని పేరుపైనే కొనసాగుతుందని హెచ్చరించారు. వాహనదారులు తమ వాహనాలకు సంబంధించిన పత్రాలు, యాజమాన్య బదిలీ వివరాల విషయంలో అప్రమత్తంగా ఉండాలని, రవాణా శాఖ అందిస్తున్న సేవలను నిర్ణీత సమయంలో వినియోగించుకోవాలని జిల్లా రవాణా శాఖ అధికారి శంకర్ నాయక్ విజ్ఞప్తి చేశారు.

## కేంద్ర ప్రభుత్వ నిధులతో చేపట్టిన రోడ్డు, వంతెన పనుల్లో జాప్యం, నాణ్యతా లోపాలు

**ప్రజల భద్రతతో చెలగాటం ఆడొద్దు**

**బీజేపీ జగిత్యాల నియోజకవర్గ ఇంచార్జ్ భోగ శ్రావణి**

జగిత్యాల అక్టోబర్ : 3 (అక్షర కలం) జిల్లా కేంద్రంలోని మంచినీళ్ల బావి నుంచి చలిగల్ వరకు సుమారు రూ.17 కోట్ల నుంచి రూ.18 కోట్ల వ్యయంతో చేపడుతున్న రోడ్డు, వంతెన నిర్మాణ పనులను బీజేపీ జగిత్యాల నియోజకవర్గ ఇంచార్జ్ బోగ శ్రావణి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. రోడ్డు నిర్మాణ పనుల్లో జాప్యం, నాణ్యతా లోపాలు, ప్రయాణికుల భద్రతకు సరైన ఏర్పాట్లు లేకపోవడంపై అధికారులు, కాంట్రాక్టర్ తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. జగిత్యాల నుంచి చలిగల్ వైపు వెళ్లే ప్రధాన రహదారిపై నిత్యం వేలాది వాహనాలు రాకపోకలు సాగిస్తుంటాయని, ఇలాంటి కీలకమైన మార్గంలో పనులు నత్తనడకన సాగడం సరికాదన్నారు. పెద్దనాల వద్ద వంతెన నిర్మాణ పనులు ఏప్రిల్‌లో ప్రారంభమైనప్పటికీ, ఇప్పటివరకు ఒకవైపు వంతెన నిర్మాణం వరకు మాత్రమే సీసీ పనులు జరిగాయని, మిగిలిన రహదారి బీటీ పనులు అస్తవ్యస్తంగా ఉన్నాయని తెలిపారు. నిర్మాణ ప్రాంతంలో ప్రమాద హెచ్చరిక బోర్డులు, సరైన అప్రోచ్ రోడ్లు, రాత్రివేళల్లో వాహనదారులకు కనిపించే భద్రతా సూచనలు ఏర్పాటు చేయకపోవడం నిర్లక్ష్యానికి నిదర్శనమన్నారు. ఇటీవల పెద్దనాల వద్ద ద్విచక్ర వాహనదారుడు ప్రమాదానికి గురైన ఘటనతో పాటు, ఈ ప్రాంతంలో పలుమార్లు ప్రమాదాలు జరిగినట్లు పేర్కొన్నారు."ప్రజల భద్రతకు ముప్పు ఏర్పడిన తర్వాత ఎవరు బాధ్యత వహిస్తారు?" అని ఆమె ప్రశ్నించారు. నిర్మాణ పనుల కారణంగా ప్రయాణికులు అదనపు దూరం ప్రయాణించాల్సి వస్తోందని, బస్సు ప్రయాణికులపై కూడా అదనపు భారం పడుతోందన్నారు. అలాగే జగిత్యాల పట్టణంలోని టవర్ ప్రాంతంలో ఇటీవల వేసిన రోడ్డు నాణ్యతపై ప్రజల నుంచి అభ్యంతరాలు వస్తున్నాయని, రోడ్డు నిర్మాణంలో ఉపయోగించిన మెటీరియల్ నాణ్యతను అధికారులు పరిశీలించాలని కోరారు."అభివృద్ధి పనుల పేరుతో కాలయాపన చేయడం మానుకోవాలి. ప్రజల ప్రాణాలు, ప్రయాణ భద్రత కంటే ఏదీ ముఖ్యం కాదు. అధికారులు, కాంట్రాక్టర్ స్పందించి పనులను నాణ్యతా ప్రమాణాలతో వేగంగా పూర్తి చేయాలి. ప్రజలకు ఎలాంటి ప్రమాదం జరిగినా సంబంధిత అధికారులు బాధ్యత వహించాల్సి ఉంటుంది" అని భోగ శ్రావణి హెచ్చరించారు.ప్రజల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని వంతెన, రోడ్డు నిర్మాణ పనులను వెంటనే వేగవంతం చేసి, అవసరమైన అన్ని భద్రతా చర్యలు చేపట్టాలని ఆమె డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జగిత్యాల పట్టణ అధ్యక్షులు కశెట్టి తిరుపతి, కౌన్సిలర్లు వేముల శ్రీనివాస్, నిమ్మల నాగరాజు, పట్టణ ప్రధాన కార్యదర్శి ఆముద రాజు, మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు దూరిశెట్టి మమత, జిల్లా కార్యదర్శి పాత రమేష్‌తో పాటు పట్టణ పదాధికారులు, ముఖ్య నాయకులు పాల్గొన్నారు.





అక్షర కలం
తెలుగు దినపత్రిక

## సంపాదకీయం...

# కాలుష్యానికి కారణమెవరు!?

**ఢిల్లీ పేరు చెప్పగానే నేటి కాలంలో టక్కున గుర్తుకు వచ్చేది కాలుష్యం. కొన్ని ఏళ్లుగా ఢిల్లీని శాసిస్తున్నది ఈ కాలుష్య మహమ్మారి. రాత్రి పగలు అనె తేడా లేకుండా ఎప్పుడు చుసిన కాలుచయం విరజిమ్ముతూనే ఉంది. మరి ఈ కాలుష్యం ఇంతలా పెరిగిపోవడానికి కారణమెవరు?. ఎందుకు ఇంతలా రోజురోజుకి పెరుగుతుంది? అంటే దీనికి ఎక్కడా సమాధానం లేకుండా పోయింది. చేతులుకాలాక ఆకులు పట్టుకున్నట్లు.. ఇప్పుడు చర్యలు చేపడితే ఎం లాభం? నిజంగా దీనికి నిజమైన సమాధానం చెప్పలేక అధికారులు చేతులెత్తేస్తున్నారు. ప్రతి ఏటా ఢిల్లీ ప్రభుత్వం కాలుష్యాన్ని నియంత్రించే చర్యలు కొన్ని ప్రకటిస్తుంది. శీతాకాలంలో పాలకులకు ఇది ఒక క్రమం తప్పలేని ఎజెండా. సోమవారం కూడా మళ్ళీ అదే జరిగింది. పలురకాల నిర్మాణాలమీద నిషేధం విధించారు, కార్యాలయ వేళల్లో మార్పుచేర్పులు ప్రకటించారు, ఆఫీసులకు వచ్చిపనిచేసే సిబ్బందిలో సగంమందిని ఇంటినుంచి పనిచేయాలంటున్నారు, నగరం బయట రిజిస్టరయిన వాహనాల నగర ప్రవేశాన్ని అడ్డుకుంటున్నారు, పార్కింగ్ చార్జీలు కూడా పెంచారు. ఈ జాబితాలో ఏవి ఎప్పటినుంచి అమల్లోకి రాబోతున్నాయన్నది అటుంచితే, శీతాకాలం ప్రవేశం వరకూ ఇష్టారాజ్యంగా సాగినవన్నీ, ఇప్పుడు అత్యంత ప్రమాదకరమైనవిగా తోచడం, పరిణమించడం విశేషం.**

ఇప్పటిచలి తాత్కాలికమేనని, అల్పపీడన ప్రభావం తగ్గితే పరిస్థితిలో కాస్తంత మార్పు రావచ్చని అంటున్నప్పటికీ, కాస్తంత అటూఇటూగా ఈ సంక్షోభం ఏటా ఎదుర్కోక తప్పనిదే. నిర్మాణాలు, కూల్చివేతలమీద పూర్తిస్థాయి నిషేధాన్ని అటుంచితే, ఇప్పటికే అమలులో ఉన్న 'నో ఫ్యూయల్-- నో పీయూసీ' విధానాన్ని మరింత కఠినంగా అమలు చేస్తారట. ఆటోమేటిక్ నంబర్‌ప్లేట్ రికగ్నేషన్ కెమెరాలు ఉన్న ఐదువందల పెట్రోల్ బంకుల్లో పాతవాహనాలమీద విరుచుకుపడతారట. రెండున్నర లక్షలవాహనాలకు ఫిట్‌నెస్ పరీక్షలు చేయబోతున్నట్టు, ఉన్న ఐదువేల ఎలక్ట్రిక్ బస్సులకు మరో నూటయాభై బస్సులను చేర్చి ప్రజారవాణాను మెరుగుపరచనున్నట్టు ప్రభుత్వం చెబుతోంది. పార్కింగ్ ఫీజులను భారీగా పెంచితే, ప్రజలు విధిగా ప్రజారవాణావైపు పరుగులు తీస్తారని అది బలంగా నమ్ముతున్నట్టు కనిపిస్తోంది. ప్రజలు నిజంగానే పబ్లిక్ ట్రాన్స్‌పోర్టు మీదే ఆధారపడితే, ఢిల్లీలో ఉన్న ఆ వ్యవస్థ ఏమాత్రం సరిపోదు. పద్నాలుగువేల బస్సులు అవసరమైన చోట సగం మాత్రమే ఉన్నాయి, నగరంలోని మొత్తం ప్రయాణికుల్లో ఐదుశాతం జనాభాను మాత్రమే మెట్రో తీసుకుపోతోంది. ఇక, వెచ్చదనంకోసం ప్రజలు చెత్తనీ, బొగ్గూకట్టెలూ కాల్చకుండా నిరోధించడానికి తాత్కాలికంగా విద్యుత్ హీటింగ్ స్పాట్‌లు ఏర్పాటు చేస్తే ప్రజలంతా అక్కడికే వెళ్ళి చలికాచుకుంటారని కూడా ప్రభుత్వం నమ్మకం. కాలుష్యకాలం కమ్ముకొచ్చినప్పుడు, బాణాసంచా వినియోగం కూడా ఒక పెద్దసమస్యగా, వివాదంగా మారడం ఏటా ఉన్నదే. టపాసుల వాడకంమీద ఆంక్షలు విధించాలంటూ దాఖలైన పిటిషన్‌మీద సుప్రీంకోర్టు బుధవారం తన అభిప్రాయాన్ని ప్రకటిస్తూ, పూర్తి నిషేధానికి తాను అనుకూలం కాదని, అలాగని, రోజంతా కాల్చడానికి ఒప్పుకోనని వ్యాఖ్యానించింది. కొన్ని రకాల టపాసుల తయారీకి కూడా ఇకపై వీలు కలగబోతోంది. దీపావళినాడు బాణాసంచా కాల్చే విషయంలో సుప్రీంకోర్టు వైఖరిలో ఇటీవల పెనుమార్పు వచ్చిన విషయం తెలిసిందే. ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) ఏలుబడిలో ఉన్నంతకాలం ఢిల్లీలో టపాసులమీద నిషేధం అమలైంది. మొదట్లో బేరియం లవణాలు లేని టపాసుల తయారీకి అనుమతించినప్పటికీ, ఆ మినహాయింపు కూడా దుర్వినియోగం కావడంతో పూర్తి నిషేధం అమలైంది. పాలకుల, న్యాయస్థానాల చొరవవల్ల, పెరిగిన కాలుష్యభయం వల్ల ఢిల్లీ వాసుల్లో



కూడా టపాసులమీద మోజు తగ్గింది. విపక్షంలో ఉండగా, ఈ నిషేధాన్ని తప్పుబడుతూ వచ్చిన బీజేపీ ఢిల్లీలో తాను అధికారంలోకి రాగానే టపాసులపై సర్వోన్నత న్యాయస్థానంతోనే సరే కానివ్వండని అనిపించుకుంది. పొరుగురాష్ట్రాల్లో పంటవ్యర్థాలను తగలబెట్టడం కూడా ఢిల్లీ కాలుష్యానికి ఒక బలమైన కారణం కనుక, పరిస్థితిలో మార్పు వస్తున్నా ఈ మారు కూడా ఆ ప్రభావాన్ని కాదనలేం. ఇప్పుడు ఢిల్లీ ప్రభుత్వం ప్రకటించిన ప్రణాళికలో అనేకం గతకాలంలోనూ అమలు జరిగినవే. గద్దెమీద ఎవరున్నా ఈ తక్షణ ఉపశమన చర్యలనే మహాద్భుతమైనవిగా అభివర్ణించుకోవడం సహజం. గ్యాస్ చాంబర్‌లాగా తయారైన ఢిల్లీలో వాయురూపంలో ఉన్న విషాన్ని దిగమింగుతున్న సామాన్యులకు ఏటా వచ్చే ఈ ఆపదనుంచి విముక్తి ఎప్పుడో తెలియడం లేదు. అంటే ఈ ప్రశ్నకు సమాధానం దొరకని పరిస్థితి. ఇప్పటికైనా ఓ ప్రణాళికాబద్ధంగా చర్యలు తీసుకుంటూ కొన్ని కఠినమైన నిర్ణయాలు అమలు చేస్తూ ఢిల్లీలో పేరుకుపోయిన కాలుష్య మహమ్మారిని పారద్రోలవచ్చు. ఆ దిశగా అధికారులు పాలకులు ఆచరణలో పెట్టి ఢిల్లీని కాపాడాలని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. లేదంటే మ్మున్ముందు మరింత ప్రాణాంతకంగా మరోచ్చునని సూచిస్తున్నారు.

## రిటైర్డ్ సింగరేణి కార్మికులకు కనీస పెన్షన్ 10 వేలు ఇవ్వాలి



**మందమర్రి, అక్టోబర్ 03 అక్షర కలం:**

రిటైర్డ్ సింగరేణి కార్మికులకు కనీస పెన్షన్ 10 వేల రూపాయలకు తగ్గకుండా ఇవ్వాలని సింగరేణి ఏరియా సింగరేణి రిటైర్డ్ కార్మికుల అసోసియేషన్ అధ్యక్షుడు వాసాల శంకర్, కార్యదర్శి నెల్లి వీరయ్య ప్రభుత్వాన్ని, యూనియన్ నాయకులను కోరారు. శుక్రవారం స్థానిక ప్రెస్ క్లబ్ లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ, సింగరేణిలో ప్రస్తుతం 350 నుంచి 1,000 రూపాయలు లోపు పెన్షన్ పొందుతున్న రిటైర్డ్ కార్మికులు సుమారు 20 వేల మంది ఉన్నారని తెలిపారు. వారికి కనీస పెన్షన్ 10 వేల రూపాయలకు పెంచేలా యూనియన్ నాయకులు ఒత్తిడి తీసుకురావాలని కోరారు. రాబోయే 12వ వేజ్ బోర్డు ఒప్పందంలో యూనియన్ నాయకులు దీనిని ప్రతిపాదించాలని విజ్ఞప్తి చేశారు. కనీసం ప్రభుత్వం చొరవ తీసుకుని చేయూత పెన్షన్ అయినా అందించాలన్నారు. అదేవిధంగా సొంత ఇళ్లు లేని రిటైర్డ్ కార్మికులకు సింగరేణి క్వార్టర్స్ లేదా 250 గజాల వరకు ఖాళీ స్థలం కేటాయించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. కార్మికులకు అందిస్తున్న హెల్త్ కార్డు పరిమితిని ప్రస్తుత 8 లక్షల రూపాయల నుంచి 25 లక్షల రూపాయలకు పెంచాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో అసోసియేషన్ కోశాధికారి ఆసం కొమురయ్య, సంయుక్త కార్యదర్శి పోలు సంపత్, ఉపాధ్యక్షులు జక్కం రాజన్న, రాజేష్, నాయకులు ఎండి ఖలీల్, సీహెచ్ గట్టయ్య, వీరయ్య, దాసరి ఎల్లారం, ఏ మదనయ్య, ఎం రాజలింగు, మల్లేశం, రామారావు, జి భూమయ్య, ఎం వీరస్వామి, పి రాజేశం, జె రవి లు పాల్గొన్నారు.

## పదవి గౌరవం కాదు... గొప్ప బాధ్యత

### కాంగ్రెస్ ఎస్సీ సెల్ జిల్లా కార్యదర్శి సోమారపు సామెల్



**మందమర్రి, అక్టోబర్ 03 అక్షర కలం:**

కాంగ్రెస్ పార్టీ సెల్ కార్యదర్శిగా బాధ్యత అప్పగించడం తనకు లభించిన గౌరవం కాదని, అణగారిన వర్గాల కోసం పనిచేసేందుకు కాంగ్రెస్ పార్టీ తనకు కల్పించిన గొప్ప బాధ్యత అని పట్టణానికి చెందిన కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ జిల్లా కార్యదర్శి సోమారపు సామెల్ శనివారం ప్రకటనలో తెలిపారు. ఎస్సి సెల్ జిల్లా కార్యదర్శిగా తనను నియమించి, తనపై నమ్మకం ఉంచి, బాధ్యత అప్పగించిన కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులకు ఆయన హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. తన నియామకానికి సహకరించిన తెలంగాణ రాష్ట్ర కార్మిక మైనింగ్ ఉపాధి కల్పన శాఖ మంత్రి డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామికి, పెద్దపల్లి ఎంపి గడ్డం వంశీకృష్ణ కు, టిపిసిసి ఎస్సీ సెల్ రాష్ట్ర చైర్మన్, మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ కి, జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పిన్నింటి రఘునాథ్ రెడ్డి కి, ఎస్సీ సెల్ జిల్లా చైర్మన్ పైడిమల్ల నర్సింగ్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు మంద తిరుమల్ రెడ్డి లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. తనకు లభించిన ఈ పదవి ఒక హోదా కాదని, ప్రజల కోసం పనిచేసే బాధ్యత అని, తనపై ఉంచిన నమ్మకం ఒక అవకాశం కాదని, ఆ నమ్మకాన్ని నిలబెట్టుకోవాల్సిన ప్రమాణం అని పేర్కొన్నారు. సమాజంలో అణగారిన వర్గాలకు హక్కులు, సమానత్వం, సామాజిక న్యాయం, సంక్షేమం అందేలా తన వంతు కృషి చేస్తానని తెలిపారు. ప్రజల సమస్యలను తన సమస్యలుగా భావించి, వారి గొంతుకగా నిలుస్తూ, పార్టీ అప్పగించిన బాధ్యతను క్రమశిక్షణతో, నిజాయితీతో, నిబద్ధతతో నిర్వర్తిస్తానన్నారు. పదవులు మారవచ్చు, బాధ్యతలు మారవచ్చు, కానీ ప్రజల పట్ల మన బాధ్యత మాత్రం మారకూడదని, అధికారం కోసం కాకుండా, అణగారిన వర్గాల ఆత్మగౌరవం కోసం, సమానత్వం కోసం, సామాజిక న్యాయం కోసం పనిచేయడమే తన లక్ష్యమని స్పష్టం చేశారు. తన నియామకానికి సహకరించిన కాంగ్రెస్ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, అభిమానులు, శ్రేయోభిలాషులందరికీ మరోమారు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

## ప్రణాళికాబద్ధంగా పనులు చేపట్టి, లక్ష్యాలను సాధించాలి

### సింగరేణి ఏరియా జీఎం ఎన్ రాధాకృష్ణ



**మందమర్రి, అక్టోబర్ 03 అక్షర కలం:**

సింగరేణిలో పనిచేసే కార్మికులు బొగ్గు ఉత్పత్తి సాధనతో పాటు రక్షణ బొగ్గు నాణ్యత ప్రమాణాలకు అత్యున్నత ప్రాధాన్యత ఇవ్వాలని ప్రణాళికాబద్ధంగా పనులు చేపడుతూ, లక్ష్యాలను సాధించాలని సింగరేణి ఏరియా జీఎం రాధాకృష్ణ తెలిపారు. శనివారం ఏరియాలోని కాసీపేట 1 గనిని సందర్శించి, గనిలో 3వ సీమ్ నార్త్ లో జరుగుతున్న బొగ్గు ఉత్పత్తి పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా జీఎం రాధాకృష్ణ మాట్లాడుతూ, గని ఉత్పత్తి ఉత్పాదకతను మరింత మెరుగుపరచడానికి అధికారులు, కార్మికులు కలిసికట్టుగా కృషి చేయాలి పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో గని మేనేజర్ డి సతీష్, గని రక్షణ అధికారి సురేష్, సర్వే అధికారి రవీందర్, ఇంజనీర్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## జాతీయస్థాయి వెడ్డింగ్ ఫోటోగ్రఫీ అవార్డు సాధించిన శ్రీనివాస్



**వీణవంక అక్టోబర్ 3 ( అక్షర కలం ):**

సిగ్మా అకాడమీ ఆఫ్ ఫోటోగ్రఫీ నిర్వహించిన 'ఇండియన్ వెడ్డింగ్ ఫోటోగ్రఫీ కాంటెస్ట్'లో వీణవంక మండలం హిమ్మత్‌నగర్ గ్రామానికి చెందిన లక్కాకుల శ్రీనివాస్ జాతీయస్థాయి 'ఎస్‌ఏపీ హెచ్‌ఎమ్ రిబ్బన్' అవార్డు, 1,000 రూపాయల నగదు బహుమతి సాధించారు. హైదరాబాద్‌లో జరిగిన కార్యక్రమంలో ఎస్‌ఏపీ ఫౌండర్ ఎం.సి. శేఖర్ చేతుల మీదుగా ఆయన ఈ పురస్కారాన్ని అందుకున్నారు. గత 16 ఏళ్లుగా ఫోటోగ్రఫీ రంగంలో ఉన్న శ్రీనివాస్ మండల కీర్తిని జాతీయస్థాయికి తీసుకెళ్లడం పట్ల మండల ప్రెసిడెంట్ సంగెం మోహన్, గ్రామస్తులు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ నిర్వాహకులకు, కుటుంబ సభ్యులకు, మిత్రులకు ధన్యవాదాలు తెలిపారు.

## నేరాల నియంత్రణే లక్ష్యం, అక్రమాలకు అడ్డుకట్ట వేయడమే ధ్యేయం

### నెంబర్ ప్లేట్ లేని, స్పష్టంగా కనిపించని వాహనాలపై ప్రత్యేక నిఘా

### మంచిర్యాల డిసిపి ఏ భాస్కర్

**అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 03:**

రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ఆదేశాల మేరకు కమిషనరేట్ పరిధిలో నేరాల నియంత్రణ, అనుమానాస్పద వ్యక్తులు, వాహనాల కదలికలపై నిఘా పెంచేందుకు నాకాబందీ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు మంచిర్యాల డిసిపి ఏ భాస్కర్ తెలిపారు. నాకాబందీలో భాగంగా శనివారం జిల్లా కేంద్రమైన మంచిర్యాల పట్టణంలోని వాణిజ్య సంస్థలు, లాడ్జీలు, మార్కెట్ ప్రాంతాలు, బ్యాంకులు, గోల్డ్ షాపులు తదితర ముఖ్యమైన ప్రాంతాల్లో పోలీసులు ప్రత్యేక తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా డిసిపి ఏ భాస్కర్ మాట్లాడుతూ, బ్యాంకులు, బంగారు దుకాణాలను లక్ష్యంగా చేసుకుని, జరిగే చోరీలు, దోపిడీలు, బర్గలరీలను ముందుగానే అరికట్టేందుకు ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసినట్లు



తెలిపారు. బ్యాంకులకు వచ్చే ఖాతాదారుల దృష్టిని మళ్లించి నగదు, విలువైన వస్తువులను అపహరించే ముఠాల కదలికలపై సైతం పోలీసులు ప్రత్యేక దృష్టి సారిస్తున్నారన్నారు. ముఖ్యమైన ప్రాంతాలు, రహదారులు, సరిహద్దుల్లో ఆర్మ్డ్ పోలీస్ సిబ్బంది, ప్రత్యేక బృందాల సహకారంతో విస్తృతంగా తనిఖీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. వాహనదారులు తప్పనిసరిగా తమ వాహనాలకు సరైన నెంబర్ ప్లేట్ ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. నెంబర్ ప్లేట్ ను వంచడం, మార్చడం, నెంబర్ ప్లేట్ లేకుండా వాహనాలు నడపడం చేయరాదన్నారు. నెంబర్ ప్లేట్ లేని, స్పష్టంగా గుర్తించలేని వాహనాలపై పోలీసులు ప్రత్యేక దృష్టి సారిస్తారని, నిబంధనలు ఉల్లంఘించే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. వాహనదారులు తప్పనిసరిగా డ్రైవింగ్ లైసెన్స్, వాహన రిజిస్ట్రేషన్ పత్రాలు, చెల్లుబాటు అయ్యే ఇన్సూరెన్స్ కలిగి ఉండాలని, ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని సూచించారు. మంచిర్యాల మహారాష్ట్ర సరిహద్దుకు సమీపంలో ఉన్నందున నేరాలకు పాల్పడిన వ్యక్తులు సరిహద్దులు దాటి పారిపోయే అవకాశాలను అరికట్టేందుకు సరిహద్దు ప్రాంతాల్లో నిఘాను మరింత పటిష్టం చేస్తున్నట్లు తెలిపారు. పోలీసులు అనునిత్యం అప్రమత్తంగా అందుబాటులో ఉంటారన్నారు. ప్రస్తుతం నిర్వహిస్తున్న నాకాబందీ పోలీసుల సన్నద్ధత, నేర నియంత్రణ వ్యవస్థను మరింత బలోపేతం చేసే కార్యక్రమంలో భాగమని, కమిషనరేట్ పరిధిలోని ముఖ్యమైన ప్రాంతాలు, రహదారులు, సరిహద్దుల్లో ఇలాంటి తనిఖీలు నిరంతరం కొనసాగుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల పట్టణ ఇన్ స్పెక్టర్ ప్రమోద్ రావు, ట్రాఫిక్ పోలీసులు, స్థానిక పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## 4 పీహెచ్ సి లను ఆకస్మికంగా తనిఖీ చేసిన డిఎంహెచ్‌ఓ డా. స్వర్ణకుమారి



**రంగారెడ్డి అక్షర కలం**

రంగారెడ్డి జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. స్వర్ణకుమారి గారు ఈ రోజు జిల్లాలోని పీహెచ్ సి ఆరుట్ల, పీహెచ్ సి మాడ్గుల, పీహెచ్ సి ఇర్విన్ మరియు పీహెచ్ సి యాచారం లను ఆకస్మికంగా సందర్శించారు.ఓపి, ఐపీ రిజిస్టర్లు, మందుల నిల్వ, కోల్డ్ చైన్, ల్యాబ్ సేవలు, సిబ్బంది హాజరు, పారిశుధ్యం, ఎన్సీడీసీ, టీబీ , ఇమ్యునైజేషన్ సేవలను పరిశీలించారు.ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని, సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని సిబ్బందికి సూచించారు.ఈ తనిఖీలలో హెల్త్ సూపర్‌వైజర్లు, సంబంధిత పీహెచ్ సి ల మెడికల్ ఆఫీసర్లు, ఏఎన్ ఎం లు, ఆశా మరియు ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

## బతుకమ్మ వెలుగులకు పన్నుల సాకులా?

### లైట్లు అడిగితే పన్నుల ప్రస్తావన ఎందుకు..?

### పన్నులు వసూలు చేయాల్సింది అధికారుల బాధ్యతే..

### ప్రజాప్రతినిధులపై నెపం తగదు - కౌన్సిలర్ సద్ది నిషిత రెడ్డి



మేడ్చల్, అక్టోబర్ 3: అక్షర కలం తెలంగాణ ఆడపడుచుల సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా జరుపుకునే బతుకమ్మ వేడుకలకు అవసరమైన లైట్లను ఏర్పాటు చేయాలని కోరితే పన్నుల వసూళ్ల అంశాన్ని తెరపైకి తీసుకురావడంపై ఎల్లంపేట్ 22వ వార్డు కౌన్సిలర్ సద్ది నిషిత రెడ్డి తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. బతుకమ్మ వేడుకలకు వెలుగులు ఏర్పాటు చేయాలని ప్రజల తరపున కోరినప్పుడు, గత ఆరు నెలలుగా మైసిరెడ్డిపల్లికి సంబంధించిన పన్నులు రావడం లేదని కమిషనర్ పేర్కొనడం ఎంతవరకు సమంజసమని ఆమె ప్రశ్నించారు. పన్నులు వసూలు చేయాల్సిన బాధ్యత మున్సిపల్ అధికారులపై ఉంటుందని నిషిత రెడ్డి స్పష్టం అన్నారు. పన్నుల వసూళ్లు, బకాయిల గుర్తింపు, నోటీసులు జారీ చేయడం, వసూళ్లను పర్యవేక్షించడం వంటి పనులు సంబంధిత మున్సిపల్ యంత్రాంగం, రెవెన్యూ సిబ్బంది పరిధిలో ఉంటాయని ఆమె పేర్కొన్నారు. ప్రజలు ఎన్నుకున్న కౌన్సిలర్‌గా తన బాధ్యత వార్డులోని సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లడం, అభివృద్ధి పనుల కోసం సమన్వయం చేయడం, ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించేలా అధికారులను కోరడమేనని చెప్పారు. "పన్నులు వసూలు చేయాల్సిన బాధ్యత అధికారులది. ప్రజల సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లే బాధ్యత ప్రజాప్రతినిధులది. బతుకమ్మ వేడుకలకు లైట్లు ఏర్పాటు చేయాలని అడిగితే పన్నులు రావడం లేదంటూ కమీషనర్ కృష్ణ రెడ్డి సమాధానం చెప్పడం సరైన విధానం కాదు" అని నిషిత రెడ్డి అన్నారు. అంతేకాకుండా ఒక ప్రజాప్రతినిధిగా అవసరమైన పనుల కోసం కమిషనర్‌ను కలిస్తే ప్రతి పనికి నా దగ్గరకు రావద్దు.. కింది స్థాయి సిబ్బందిని సంప్రదించండి అనే విధంగా చెప్పడం ఎంతవరకు సమంజసమని ఆమె ప్రశ్నించారు. ప్రజల సమస్యల పరిష్కారం కోసం ప్రజాప్రతినిధులు, అధికారులు పరస్పరం సమన్వయంతో పనిచేయాల్సి ఉండగా, బాధ్యతలను ఒకరిపై మరొకరు నెట్టడం సరికాదని నిషిత రెడ్డి పేర్కొన్నారు. బతుకమ్మ పండుగ సందర్భంగా ప్రజలు పెద్ద ఎత్తున వేడుకలు నిర్వహించే ప్రాంతాల్లో తగిన వెలుతురు, పారిశుద్ధ్యం, ఇతర మౌలిక సదుపాయాలు కల్పించాల్సిన అవసరం ఉందని ఆమె అన్నారు. పన్నుల వసూళ్లలో లోపాలు ఉంటే వాటిని సంబంధిత అధికారులు పరిశీలించి చర్యలు తీసుకోవాలని, ప్రజా సమస్యలకు వాటిని అడ్డంకిగా చూపకూడదని నిషిత రెడ్డి డిమాండ్ చేశారు.

అక్షరకలం
తెలుగు దినపత్రిక

## ఆట



# రీఎంట్రీ ఇవ్వనున్న సిరాజ్

### టీమిండియా మరో ఆసక్తికరపోరుకు సిద్ధం

### వెస్టిండీస్‌తో రెండో వన్డేకు భారత తుది జట్టు ప్రకటన

వెస్టిండీస్‌తో మూడు వన్డేల సిరీస్‌లో శుభారంభం చేసిన టీమిండియా మరో ఆసక్తికరపోరుకు సిద్దమైంది. గువహతి వేదికగా బుధవారం జరగనున్న రెండో వన్డేలో పర్యాటక విండీస్‌తో ఆతిథ్య భారత్ అమీతుమీ తేల్చుకోనుంది. విరాట్ కోహ్లీ, శుభ్‌మన్ గిల్‌ల విధ్వంసకర శతకాలతో తొలి మ్యాచ్‌లో గెలిచిన భారత్.. మూడు వన్డేల సిరీస్‌లో 1-0తో ఆధిక్యంలో నిలిచింది. రెండో వన్డేలోనూ విజయం సాధించి మరో మ్యాచ్ మిగిలి ఉండగానే సిరీస్ కైవసం చేసుకోవాలనుకుంటోంది. తద్వారా ఆఖరి వన్డేలో బెంచ్ ఆటగాళ్లకు అవకాశం ఇవ్వాలని భావిస్తోంది. మరోవైపు తొలి వన్డేలో చేసిన తప్పిదాలను సరిచేసుకొని రెండో మ్యాచ్‌లో విజయం సాధించాలనే పట్టుదలతో వెస్టిండీస్ ఉంది. దాంతో ఈ మ్యాచ్‌పై సర్వత్రా ఆసక్తి నెలకొంది. తొలి వన్డేకు దూరంగా ఉన్న మహమ్మద్ సిరాజ్.. ఈ మ్యాచ్ ఆడే అవకాశం ఉంది. సిరాజ్ కోసం ప్రసిధ్ కృష్ణకు విశ్రాంతి ఇవ్వవచ్చు. మిగతా కాంబినేషన్‌లో పెద్దగా మార్పులు జరిగే అవకాశం లేదు. రోహిత్ శర్మ, శుభ్‌మన్ గిల్ ఓపెనర్లుగా ఆడనుండగా.. విరాట్ కోహ్లీ ఫస్ట్ డౌన్‌లో ఆడనున్నాడు. రుతురాజ్ గైక్వాడ్ నాలుగో స్థానంలో బ్యాటింగ్ చేయనున్నాడు. తొలి వన్డేలో ఈ నలుగురికే బ్యాటింగ్ చేసే అవకాశం రాగా.. కోహ్లీ, గిల్ శతకాలతో చెలరేగారు. 32 పరుగులతో రోహిత్ పర్వాలేదనిపించినా.. అతను భారీ ఇన్నింగ్స్ బాకీ ఉన్నాడు. రవీంద్ర జడేజా, కేఎల్ రాహుల్, నమన్ ధీర్, నితీష్ కుమార్ రెడ్డి తర్వాతి స్థానాల్లో బౌలింగ్ చేయనున్నారు. స్పెషలిస్ట్ స్పిన్నర్‌గా కుల్దీప్ యాదవ్ ఆడనున్నాడు. తొలి వన్డేలో కుల్దీప్ యాదవ్ 4 వికెట్లతో సత్తా చాటాడు. గువాహటి భారత్‌కు కలిసొచ్చిన మైదానం. ఇక్కడ ఆడిన రెండు వన్డేల్లోనూ టీమిండియా గెలిచింది. కోహ్లీ ఈ రెండు మ్యాచ్‌ల్లోనూ సెంచరీలు చేయగా, రోహిత్ శర్మ కూడా ఓ సెంచరీ, ఓ అర్ధసెంచరీతో ఆకట్టుకున్నాడు. ఈ వేదికపై జరిగిన నాలుగు వన్డే ఇన్నింగ్స్‌ల్లోనూ 300కు పైగా పరుగులు నమోదయ్యాయి. దీంతో మరోసారి బ్యాటర్లదే ఆధిపత్యంగా సాగే అవకాశం కనిపిస్తోంది. బౌలింగ్ విభాగంలో మార్పులు ఉంటాయా అన్నది ఆసక్తికరంగా మారింది. తొలి వన్డేలో మహ్మద్ సిరాజ్, ఆకిబ్ నబీ బెంచ్‌కే పరిమితమయ్యారు. ధ్రువ్ జురెల్‌కు అవకాశం ఇవ్వడంతో పాటు యశస్వి జైస్వాల్‌ను కూడా ఆడించే ఆలోచన ఉండొచ్చని తెలుస్తోంది. బుధవారం మధ్యాహ్నం 2 గంటలకు మ్యాచ్ ప్రారంభం కానుంది. స్టార్ స్పోర్ట్స్ నెట్‌వర్క్‌లో ప్రత్యక్ష ప్రసారం, జియోహాట్‌స్టార్‌లో లైవ్ స్ట్రీమింగ్ ఉంటుంది. తొలి వన్డేలో కోహ్లీ 88 బంతుల్లో అజేయంగా 139 పరుగులు చేశాడు. గిల్ 108 బంతుల్లో 110 పరుగులతో మెరిశాడు. వెస్టిండీస్ తరఫున జాన్ క్యాంప్‌బెల్ 60 బంతుల్లో 62, జస్టిన్ గ్రీవ్స్ 108 బంతుల్లో 101 పరుగులు చేశారు. ఒక దశలో విండీస్ 19 ఓవర్లకు వికెట్ నష్టపోకుండా 135 పరుగులు చేసింది. ఆ తర్వాత కుల్దీప్ యాదవ్ (4/40) అద్భుత బౌలింగ్ తో కీలక వికెట్లు తీసి మ్యాచ్‌ను భారత్ వైపు తిప్పాడు.









## కోహ్లీ కెప్టెన్సీకి నేను వీరాభిమానిని..

### ఆ వార్తలను చూసి నవ్వుకుంటాం

### మాజీ కెప్టెన్ రోహిత్ శర్మ వెల్లడి

టీమిండియా స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీపై మాజీ కెప్టెన్ రోహిత్ శర్మ ప్రశంసల జల్లు కురిపించాడు. కోహ్లీ ఏ మాత్రం మారలేదని, అతనితో బ్యాటింగ్ చేయడం చాలా సరదాగా ఉంటుందని చెప్పుకొచ్చాడు. తమ మధ్య విభేదాలు ఉన్నాయంటూ వచ్చే వార్తలను చూసి ఇద్దరం నవ్వుకుంటామని తెలిపాడు. విరాట్ కోహ్లీ టెస్ట్ కెప్టెన్సీకి తాను వీరాభిమానిని అని చెప్పాడు. వెస్టిండీస్‌తో మూడు వన్డేల సిరీస్‌ను విరాట్ కోహ్లీ సెంచరీతో మొదలుపెట్టిన సంగతి తెలిసిందే. తొలి వన్డేలో విధ్వంసకర శతకంతో చెలరేగిన కోహ్లీ.. భారత విజయంలో కీలక పాత్ర పోషించాడు.

అక్షరకలం
తెలుగు దినపత్రిక



## సినిమా
CINEMA




## నవంబర్ 13న థియేటర్లలోకి 'గీతాంజలి'

అక్కినేని నాగార్జున కెరీర్‌లో ఒక మైలురాయిగా నిలిచిపోయిన క్లాసిక్ రొమాంటిక్ డ్రామా 'గీతాంజలి' రీ-రిలీజ్‌కు తేదీ ఖరారైంది. ఈ చిత్రాన్ని 4కే డిజిటల్ వెర్షన్‌లో నవంబర్ 13న థియేటర్లలో విడుదల చేయనున్నట్లు అన్నపూర్ణ స్టూడియోస్ అధికారికంగా ప్రకటించింది. గతంలో ఈ చిత్రాన్ని నాగార్జున పుట్టినరోజు సందర్భంగా ఆగస్టు 28న విడుదల చేయాలని ప్లాన్ చేశారు. అయితే, పిక్చర్, సౌండ్ క్వాలిటీని మరింత మెరుగుపరిచేందుకు అదనపు పునరుద్ధరణ పనులు అవసరం కావడంతో విడుదల వాయిదా పడింది.




## ఫెడరేషన్ పెద్దలతో సుమలత వాగ్వాదం

తెలుగు చలనచిత్ర పరిశ్రమలో మరో వివాదం రాజుకుంది. డాన్సర్స్ అసోసియేషన్‌లో నెలకొన్న విభేదాలు తారాస్థాయికి చేరాయి. గురువారం హైదరాబాద్ ఫిల్మ్ నగర్‌లోని ఫిల్మ్ ఛాంబర్ వద్ద తీవ్ర ఉద్రిక్త వాతావరణం నెలకొంది. తెలుగు ఫిల్మ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ ముఖ్య నాయకుల సమావేశం జరుగుతుండగా, కొరియోగ్రాఫర్ జానీ మాస్టర్ భార్య సుమలత లోపలికి వెళ్లేందుకు ప్రయత్నించారు. అయితే, ఆమెను లోనికి అనుమతించకపోవడంతో ఫెడరేషన్ పెద్దలతో ఆమె తీవ్ర వాగ్వాదానికి దిగారు. డాన్సర్స్ అసోసియేషన్ అధ్యక్షురాలిగా ఎన్నికైన తనను కీలక సమావేశానికి పిలవకపోగా, కనీసం లోపలికి కూడా రానివ్వకపోవడంపై సుమలత తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఫెడరేషన్ నాయకులు తమ సంఘం ఆత్మగౌరవాన్ని దెబ్బతీస్తున్నారంటూ ఫిల్మ్ ఛాంబర్ బయట ఆందోళన చేపట్టడంతో అక్కడ గందరగోళం ఏర్పడింది. ఇదిలా ఉండగా, ఇటీవల డాన్సర్స్ అసోసియేషన్‌లో తలెత్తిన వివాదాల నేపథ్యంలో సుమలత నేతృత్వంలోని కార్యవర్గాన్ని రద్దు చేస్తున్నట్లు ఫెడరేషన్ ప్రకటించింది. అంతేకాకుండా, అక్టోబర్ 18న అసోసియేషన్‌కు కొత్తగా ఎన్నికలు నిర్వహించనున్నట్లు స్పష్టం చేసింది. అయితే, ఫెడరేషన్ తీసుకున్న ఈ ఏకపక్ష నిర్ణయం చట్టవిరుద్ధమని, తమను కావాలనే అణచివేస్తున్నారని సుమలత వర్గం ఆరోపిస్తోంది. మరోవైపు, ప్రముఖ కొరియోగ్రాఫర్ జానీ మాస్టర్‌పై గతంలో విధించిన 'సహాయ నిరాకరణ' నిర్ణయాన్ని కొనసాగిస్తున్నట్లు ఫెడరేషన్ తేల్చి చెప్పింది. ఈ పరిణామాలతో డాన్సర్స్ అసోసియేషన్ వివాదం మరింత ముదురుతోంది. ఫెడరేషన్ చర్యలపై న్యాయపరంగా పోరాడతామని సుమలత, జానీ మాస్టర్ మద్దతుదారులు హెచ్చరిస్తున్నారు.




## 'సిగ్మా' సినిమాపై నెగెటివ్ ప్రచారం

టాలీవుడ్ ట్యాలెంటెడ్ హీరో సందీప్ కిషన్ నటిస్తోన్న లేటెస్ట్ సినిమా 'సిగ్మా'. తమిళనాడు ముఖ్యమంత్రి దళపతి విజయ్ కుమారుడు జేసన్ విజయ్ ఈ సినిమాతో దర్శకుడిగా పరిచయమవుతున్నారు. తెలుగమ్మాయి ఫరియా అబ్దుల్లా కథానాయికగా నటిస్తోంది. రాజు సుందరం, సంపత్ రాజ్ తదితరులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఇప్పటికే అన్ని హంగులు పూర్తి చేసుకున్న 'సిగ్మా' సినిమా నేడు ప్రేక్షకుల ముందుకు రానుంది. కాగా మరికొన్ని గంటల్లో సిగ్మా సినిమ్ రిలీజ్ ఉండనుండగా, హీరో సందీప్ కిషన్ సోషల్ మీడియా వేదికగా ఒక సంచలన పోస్ట్ పెట్టాడు. సామాజిక మాధ్యమాల వేదికగా తమన సినిమాపై నెగెటివ్ ప్రచార చేయడంపై సందీప్ తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. 'గత కొన్ని రోజులుగా నేను, నా కొత్త మూవీ లక్ష్యంగా పలువురు ఎక్స్ (ట్విట్టర్) వేదికగా పోస్టులు పెట్టడం చూస్తున్నా. దీని వెనుక ఎవరున్నా, డబ్బులిచ్చి ఇలా ఎందుకు చేయిస్తున్నారో నాకు బాగా తెలుసు.

అక్షరకలం
తెలుగు దినపత్రిక
నల్లగొండ-సూర్యాపేట-యాదాద్రి

# అక్షరం నేర్పిన బడికి.. అండగా నిలిచిన మధుబాబు



అక్షరకలం నల్గొండ

?తాను చదివిన బడి రుణం తీర్చుకునేందుకు ఎర్రబెల్లి (నిడమనూరు మండలం) జెడ్పీహెచ్ఎస్ పూర్వ విద్యార్థి, బీఆర్ఎస్ నాయకుడు, మాల మహానాడు నల్గొండ జిల్లా అధ్యక్షుడు లకుమాల మధుబాబు ముందుకొచ్చారు. పాఠశాల అభివృద్ధికి, విద్యార్థుల అవసరాల నిమిత్తం ఉపాధ్యాయురాలు జీహెచ్ఎం ములుగు వాసంతి కోరిక మేరకు ఆయన రూ.5,000 ఆర్థిక సాయం అందించారు. పాఠశాల పురోగతికి పూర్వ విద్యార్థులు ఇలా చేయూతనందించడం పట్ల ఉపాధ్యాయులు, సిబ్బంది హర్షం వ్యక్తం చేస్తూ మధుబాబును అభినందించారు.

# డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కతో ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య భేటీ



అక్షరకలం యాదాద్రి భువనగిరి

?తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆలేరు నియోజకవర్గంలో చేపట్టాల్సిన అభివృద్ధి పనులు, మౌలిక వసతులు, సంక్షేమ పథకాల అమలుపై చర్చించారు. నియోజకవర్గ సమగ్ర అభివృద్ధికి ప్రభుత్వం నుంచి పూర్తి సహకారం అందించాలని ఈ సందర్భంగా డిప్యూటీ సీఎంను కోరారు.

# ఫోటోగ్రాఫర్ యేళ్ల బయ్యన్నకు కళాపురస్కార్



చిట్యాల : అక్టోబర్ 03 ( అక్షర కలం )

నల్గొండ జిల్లా చిట్యాల పట్టణానికి చెందిన సీనియర్ ఫోటోగ్రాఫర్ యేళ్ల బయ్యన్న ఫోటోగ్రఫీ రంగంలో ప్రతిష్టాత్మక కళాపురస్కార్-26 అవార్డును అందుకున్నారు. సాంప్రదాయ ఫోటోగ్రఫీలో విశిష్ట ప్రతిభ కనబరిచినందుకు ఆయనకు ఉత్తమ ట్రెడిషనల్ ఫోటోగ్రాఫర్ అవార్డు లభించింది. ఈ నెల 2, 3, 4 తేదీల్లో శంషాబాద్‌లోని ఎస్ఎస్ కన్వెన్షన్ హాల్‌లో ఫోటోటెక్, ఎడిట్ పాయింట్ ఇండియా సంస్థల సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన ఫోటోగ్రఫీ ఎక్స్‌పోలో భాగంగా భారత్ కళాపురస్కార్-26 కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన ఫోటోగ్రఫీ పోటీలో సాంప్రదాయ ఫోటోగ్రఫీ విభాగంలో యేళ్ల బయ్యన్న ప్రతిభ కనబరిచి అవార్డును దక్కించుకున్నారు. ఈ కార్యక్రమంలో సంస్థ నిర్వాహకులు అభిమన్యు రెడ్డి, ఇప్పలపల్లి రమేష్ చేతుల మీదుగా యేళ్ల బయ్యన్న అవార్డును అందుకున్నారు. చిట్యాల ప్రాంతానికి చెందిన ఫోటోగ్రాఫర్ ప్రతిష్టాత్మక వేదికపై అవార్డు అందుకోవడం పట్ల స్థానికులు, ఫోటోగ్రఫీ రంగానికి చెందిన పలువురు అభినందనలు తెలిపారు.

# టీకాల కార్యక్రమం తీరుపై అధికారుల ఆకస్మిక తనిఖీ

చిట్యాల : అక్టోబర్ 03 (అక్షర కలం)

నల్లగొండ జిల్లా చిట్యాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో ఉన్న, వనిపాకల గ్రామంలోని సబ్ సెంటర్, శివనేని గూడెం ఔట్‌రీచ్ సెషన్‌ను డీఎంహెచ్ఓ డాక్టర్ రాహుల్ ఆకస్మికంగా సందర్శించి తనిఖీ చేశారు. ఆయన వెంట నల్గొండ డిప్యూటీ డీఎంహెచ్ఓ డాక్టర్ నాగేష్, హెచ్ఈఈఓ అంజయ్య గౌడ్ ఉన్నారు. ఈ సందర్భంగా ఆయా కేంద్రాల్లో నిర్వహిస్తున్న ఇమ్యూనైజేషన్ కార్యక్రమాన్ని అధికారులు పరిశీలించారు. టీకాల కార్యక్రమానికి సంబంధించిన రికార్డులు, రిజిస్టర్లను తనిఖీ చేసి వివరాలను పరిశీలించారు. రికార్డులు, రిజిస్టర్లను ఎప్పటికప్పుడు సక్రమంగా నిర్వహించాలని, టీకాల కార్యక్రమానికి సంబంధించిన మార్గదర్శకాలను కచ్చితంగా పాటించాలని అధికారులు సిబ్బందికి సూచించారు. ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందేలా సిబ్బంది బాధ్యతగా విధులు నిర్వహించాలని ఆదేశించారు.



# నెర్రబారిన పొలాలు.. రైతు గుండెల్లో 'కరువు' మంటలు!

**ఎల్‌నినో పంజాతో నిలువునా ఎండిపోతున్న పత్తి, వరి**

**35% తక్కువగా పడిన వర్షపాతం.. అడుగంటిన భూగర్భ జలాలు**

**ఎకరానికి క్వింటాలు పత్తి రావడం కూడా కష్టమే.. చేతికొచ్చే దశలో ఎండిన వరి**

**పంటల్లేక రైతులు.. రోజువారీ పనుల్లేక రోడ్డున పడ్డ వ్యవసాయ కూలీలు**

**చండూరును 'కరువు మండలం'గా ప్రకటించి.. ఎకరానికి రూ.30 వేల పరిహారం ఇవ్వాలి!**

అక్షరకలం,చండూరు

ఈ ఏడాది వర్షాభావ పరిస్థితులు, ఎల్‌నినో ప్రాణాంతక ప్రభావం చండూరు మండల వ్యవసాయ రంగాన్ని తీవ్రంగా దెబ్బతీశాయి. ఈ సీజన్‌లో పడాల్సిన సాధారణ వర్షపాతం కంటే 30% నుంచి 40% వరకు తక్కువగా వర్షపాతం నమోదు కావడంతో రైతాంగం తీవ్ర నిరాశ నిస్పృహల్లో కూరుకుపోయింది. వానాకాలం సీజన్ ప్రారంభమై నాలుగు నెలలు గడుస్తున్నా సకాలంలో వర్షాలు కురవక, ఎకరాకు వేలకు వేలు పెట్టుబడులు పెట్టి సాగు చేసిన పత్తి, వరి పంటలు కళ్లముందే ఎండిపోతుండటంతో అన్నదాతలు దిక్కుతోచని స్థితిలో అల్లాడుతున్నారు.

**పత్తికి రాని దిగుబడి.. తీరని నష్టం:**

సాధారణంగా చండూరు మండలంలో ఎకరానికి 8 నుంచి 12 క్వింటాళ్ల వరకు పత్తి దిగుబడి వచ్చేది. కానీ ఈసారి




తీవ్ర వర్షాభావంతో చేలన్నీ నిలువునా ఎర్రబారిపోయాయి. ఎకరానికి కనీసం ఒక క్వింటాలు పత్తి కూడా వచ్చే పరిస్థితి కనిపిస్తలేదు. పెట్టిన పెట్టుబడులు కూడా వెనక్కి వచ్చే అవకాశం లేకపోవడంతో రైతులు అప్పుల ఊబిలో కూరుకుపోయే పరిస్థితి ఏర్పడింది.

**అడుగంటిన జలాలు.. ఎండిపోతున్న వరి:**

మరోవైపు వర్షాలు లేక మండలంలో భూగర్భ జలాలు దారుణంగా పడిపోయాయి. బోర్లలో నీళ్లు అడుగంటిపోవడంతో నిండుగా పెరిగి, చేతికొచ్చే దశలో ఉన్న వరి చేలు ఎండిపోతున్నాయి. వేసవి కాలాన్ని తలపించేలా పొలాలు నెర్రలు చాచడంతో రైతుల ఆవేదన వర్ణనాతీతంగా మారింది.

**ఉపాధి కోల్పోయి అల్లాడుతున్న కూలీలు:**

పంటలు దెబ్బతినడంతో కేవలం రైతులే కాకుండా వ్యవసాయ కూలీల బతుకులు కూడా అగమ్యగోచరంగా మారాయి. సాధారణంగా ఈ సీజన్‌లో కూలీలకు విపరీతమైన డిమాండ్ ఉండేది. కానీ ఇప్పుడు చేన్లలో పనులు లేకపోవడంతో కూలీలకు రోజువారీ ఉపాధి దొరకడం గగనమైంది. ఉపాధి కోల్పోయిన కూలీ కుటుంబాలు పస్తులుండాల్సిన పరిస్థితులు ఏర్పడుతున్నాయి.

**ఎకరానికి రూ. 30,000 పరిహారం చెల్లించాలి:**

తీవ్ర వర్షాభావంతో నష్టపోయిన చండూరు మండలాన్ని ప్రభుత్వం తక్షణమే 'కరువు మండలం'గా ప్రకటించాలని స్థానిక రైతాంగం డిమాండ్ చేస్తోంది. వ్యవసాయ అధికారులు వెంటనే క్షేత్రస్థాయిలో పర్యటించి ఎండిపోయిన పత్తి, వరి పంటల నష్టాన్ని అంచనా వేయాలని, నష్టపోయిన ప్రతి రైతుకు ఎకరానికి రూ. 30,000 నష్టపరిహారం చెల్లించి ఆదుకోవాలని, అలాగే కూలీలకు ఉపాధి హామీ పనులు కల్పించాలని కోరుతున్నారు.

# రోడ్డు ప్రమాదాల నివారణకు సమన్వయం తప్పనిసరి --కలెక్టర్ చంద్రశేఖర్

**--బ్లాక్‌స్పాట్ల గుర్తింపు, ఎన్‌హెచ్-65పై ఆక్రమణల తొలగింపునకు ఆదేశాలు**

**-- ప్రతి 30 కి.మీ.కి అంబులెన్స్, క్రేన్ అందుబాటులో ఉంచాలని స్పష్టం**

ఉమ్మడి నల్గొండ బ్యూరో అక్షరకలం

జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ ఆదేశించారు. నేషనల్ హైవేలపై ప్రతి 30 కిలోమీటర్లకు ఒక అంబులెన్స్, క్రేన్, హెల్పర్‌ను అందుబాటులో ఉంచాలని అన్నారు. శనివారం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో జిల్లా రోడ్డు భద్రత కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన సమీక్ష సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రమాదాలు ఎక్కువగా జరిగే ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి సారించాలని, 26 మంది అధికారులతో ఏర్పాటు చేసిన టాస్క్‌ఫోర్స్ నిరంతరం రోడ్డు భద్రతను పర్యవేక్షించాలని, జంక్షన్ల వద్ద ఒక్క ప్రాణం కూడా కోల్పోకుండా అవసరమైన చర్యలు చేపట్టాలని, నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. మిర్యాలగూడ--నందిపాడు రహదారి, చిట్యాల--నార్కట్‌పల్లి, కొండమల్లేపల్లి--ఆలగడప, డిండి--కొండపల్లి, నార్కట్‌పల్లి--వాడపల్లి మార్గాల్లో ప్రమాదాల






నివారణకు అవసరమైన చర్యలు చేపట్టాలని, దామరచర్ల రైల్వే బ్రిడ్జి, లైటింగ్ ఏర్పాటు చేయాలని కట్టంగూర్ పెట్రోల్ బంక్ ప్రాంతాల్లో అవసరమైన చోట స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయాలని . ఎన్‌హెచ్-65పై ఆక్రమణలను తొలగించాలని, రోడ్లపై వాహనాలు నిలిపి ఉంచకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. మున్సిపాలిటీ, గ్రామపంచాయతీ పరిధిలో రోడ్ల ఆక్రమణలను తొలగించాలని, ఉల్లంఘనలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకోవాలని, జిల్లాలోని బ్లాక్‌స్పాట్లను గుర్తించి తదుపరి సమావేశం నాటికి వాటి సంఖ్యను తగ్గించేలా కార్యాచరణ రూపొందించాలని, రోడ్డు ప్రమాదాల నివారణకు కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసి నిరంతర పర్యవేక్షణ చేపట్టాలని, సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు నేషనల్ హైవేలపై సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని సూచించారు. రోడ్డు ప్రమాదాల్లో గాయపడిన వారికి తక్షణ వైద్యసేవలు అందించేందుకు అవసరమైన ప్రాంతాల్లో ట్రామా కేర్ హెల్త్ సెంటర్ల ఏర్పాటుకు సీఎస్ఆర్ నిధులను వినియోగించేలా చర్యలు చేపట్టాలని కలెక్టర్ తెలిపారు. జిల్లా ఎస్పీ శరత్చంద్ర పవర్ మాట్లాడుతూ మిర్యాలగూడ పట్టణంలోకి లారీల రాకపోకలకు సమయపాలన విధించే అంశాన్ని పరిశీలించాలని సూచించారు. ఎన్‌హెచ్-65 పరిధిలో ప్రమాదాలకు కారణమవుతున్న డాబాల దగ్గర లారీలను ఆపకుండా చూసుకోవాలనీ సంబంధిత డాబాల యజమానులతో ఒక అవగాహన కార్యక్రమం నిర్వహించాలని, జిల్లాలో ప్రస్తుతం 30 బ్లాక్‌స్పాట్లు ఉన్నాయని, తదుపరి సమావేశం నాటికి వాటిని తగ్గించేలా ప్రణాళిక రూపొందించి అమలు చేస్తామని చెప్పారు. ఈ సమావేశానికి రవాణా శాఖ డిప్యూటీ కమిషనర్ డాక్టర్ శ్రీవాణి, జిల్లా రెవిన్యూ అధికారి దశరథ, జాతీయ రహదారులు ఆర్ అండ్ బి పంచాయతీరాజ్, ఎక్సైజ్ తదితర శాఖల జిల్లా అధికారులు హాజరయ్యారు.

# ఆడా ? మగా? అని చెబితే ఆస్పత్రి సీజ్ !

**-- కామినేనిలో డీఎంహెచ్‌వో తీవ్ర హెచ్చరికలు**

**స్కానింగ్ మెషిన్ల నుంచి రికార్డుల దాకా... కామినేని ఆస్పత్రిని జల్లెడ పట్టిన డీఎంహెచ్‌వో డా. రాహుల్**

ఉమ్మడి నల్గొండ బ్యూరో అక్షరకలం

నార్కట్పల్లి లోని కామినేని ఆసుపత్రిలో జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కే. రాహుల్ శుక్రవారం ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఆసుపత్రిలో పీసీ అండ్ పిఎన్డిటి చట్టం అమలు తీరు, అల్ట్రాసౌండ్ స్కానింగ్ విధానం, సంబంధిత రికార్డుల నిర్వహణను ఆయన నిశితంగా పరిశీలించారు. ?ఈ సందర్భంగా ఆసుపత్రిలోని అల్ట్రాసౌండ్ స్కానింగ్ యంత్రాల పనితీరు, స్కానింగ్ రికార్డులు, రిజిస్టర్లు, గర్భిణీలకు నిర్వహించిన పరీక్షల వివరాలను డీఎంహెచ్‌వో స్వయంగా తనిఖీ చేశారు. అనంతరం ఆసుపత్రిలో విధులు నిర్వహిస్తున్న రేడియాలజిస్టులు, గైనకాలజిస్టులతో ప్రత్యేక సమీక్షా సమావేశం నిర్వహించి, పీసీ అండ్ పిఎన్డిటి చట్ట నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని ఆదేశించారు. ?ఈ సందర్భంగా డాక్టర్ కే. రాహుల్ మాట్లాడుతూ, ఎట్టి పరిస్థితుల్లోనూ భ్రూణ లింగ నిర్ధారణ పరీక్షలు నిర్వహించరాదని, చట్టాన్ని ఉల్లంఘించి అటువంటి చర్యలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రతి గర్భిణీ వివరాలను నిబంధనల ప్రకారం పూర్తిగా నమోదు చేయాలని, అల్ట్రాసౌండ్ పరీక్షల వివరాలను రికార్డులతో పాటు నిర్దేశిత ఆన్‌లైన్ వ్యవస్థలో సక్రమంగా పొందుపరచాలని స్పష్టం చేశారు. అలాగే ఆసుపత్రిలో వినియోగిస్తున్న అల్ట్రాసౌండ్, సీటీ స్కాన్, ఎంఆర్ఐ యంత్రాలకు సంబంధించి చట్టబద్ధమైన అనుమతులు తప్పనిసరిగా ఉండాలన్నారు. అనంతరం ఆసుపత్రిలో అమలు చేస్తున్న జాతీయ ఆరోగ్య కార్యక్రమాలను, డీ-అడిక్షన్ సెంటర్‌ను సందర్శించి అక్కడ అందిస్తున్న సేవలు,



రికార్డులను పరిశీలించారు. మెడికల్ సూపరింటెండెంట్‌తో కలిసి ప్రజలకు అందుతున్న వైద్య సేవలపై సమీక్ష నిర్వహించారు. ఈ తనిఖీల్లో డిప్యూటీ డి ఎం ఎచ్ ఓ డాక్టర్ కే. నాగేష్, ఆరోగ్య విద్యా విస్తరణ అధికారి ఏ. అంజయ్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



అక్షరకలం
తెలుగు దినపత్రిక
నల్లగొండ-సూర్యాపేట-యాదాద్రి

# న్యాయం అడిగితే దాడి చేస్తారా ?

--గ్రామసభలో విఓఏ పై దాడి హేయం

-- అట్రాసిటీ, హత్యాయత్నం కేసులు నమోదు చేయాలి

--జిల్లా గౌరవాధ్యక్షులు చిన్నపాక లక్ష్మీనారాయణ



**ఉమ్మడి నల్గొండ బ్యూరో అక్షరకలం**

వివో ఏను కులం పేరుతో దూషించి దాడి చేసిన మాజీ సర్పంచ్ భర్త కుప్పల అమర్నాథ్ ను కఠినంగా శిక్షించాలని తెలంగాణ ఐకెపి వివోఏల సంఘం (సిఐటియు) నల్గొండ జిల్లా కమిటీ గౌరవ అధ్యక్షులు చినపాక లక్ష్మీనారాయణ, జిల్లా అధ్యక్ష కార్యదర్శులు చిలుముల దుర్గయ్య పొడిచేటి సులోచన లు డిమాండ్ చేశారు. శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ నల్లగొండ జిల్లా చింతపల్లి మండలం పి కె మల్లేపల్లి లో ఐకెపి వివో ఏ గా పనిచేస్తున్న గనిపెల్లి మాధవి ని గ్రామ సభలో ప్రజలందరి సమక్షంలో కులం పేరుతో దూషించి దాడి చేసిన మాజీ సర్పంచ్ భర్త కుప్పల అమర్నాథ్ పై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుతోపాటు హత్యాయత్నం కేసు నమోదు చేసి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. గత కొంతకాలంగా సంఘ బంధం రుణాలు తీసుకొని కట్టమని అడిగినందుకు ఆమెను కొంతమంది వేధింపులకు గురి చేస్తున్నారని అన్నారు. గత కొంతకాలంగా వివో ఏను టార్గెట్ గా చేసుకొని అన్యాయంగా అధికారులకు కంప్లైంట్ చేయడం ఆమె పేరు ఆన్లైన్లో నుంచి తొలగించడం జరిగిందని దానిపై కోర్టు తీర్పు వచ్చిన నియమాకం చేయకుండా గ్రామ సభలో న్యాయం చేయాలని మాట్లాడుతున్న వివో ఏ గనిపల్లి మాధవి దాడి చేయడం హేయమైన చర్యగా పేర్కొన్నారు. ఇప్పటికైనా మాధవికి న్యాయం చేయాలని వివో ఏ ల మీద జరుగుతున్న దాడులు వేధింపులు అరికట్టాలని లేకపోతే జిల్లా వ్యాప్తంగా ఆందోళన సిద్ధమవుతామని వారు హెచ్చరించారు. ఈ విలేకరుల సమావేశంలో జిల్లా నాయకులు ఎడవెల్లి పాపయ్య, ఆదిరాల లక్ష్మీ , జిల్లా సునీత, డి. రజిత వెంకటమ్మ పాల్గొన్నారు.

# నల్గొండ లో అఖిల భారత కిసాన్ సభ మహాసభలు

-- రైతు సమస్యలపై అఖిలపక్ష సమావేశానికి జూలకంటి డిమాండ్




**అక్షరకలం నల్గొండ**

?రైతులు ఎదుర్కొంటున్న సమస్యలపై రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేసి, రైతు సంఘాలు, రాజకీయ పార్టీల సూచనలతో చర్యలు చేపట్టాలని అఖిల భారత కిసాన్ సభ 36వ మహాసభ ఆహ్వాన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు జూలకంటి రంగారెడ్డి డిమాండ్ చేశారు. శనివారం నల్లగొండలోని దొడ్డి కొమరయ్య భవన్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. నవంబర్ 15 నుంచి 18 వరకు నల్లగొండలో 36వ జాతీయ మహాసభలు జరగనున్నాయని పేర్కొన్నారు. అనంతరం తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం అధ్యక్షులు పోతినేని సుదర్శన్ మాట్లాడుతూ నవంబర్ 15న లక్ష మందితో భారీ బహిరంగ సభ నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. పండిన పంటలకు గిట్టుబాటు ధర లేక, విద్యుత్ కోతలు, సాగునీటి కొరత మరియు కరువు పరిస్థితులతో పంటలు ఎండిపోతున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. నాగార్జునసాగర్ ఎడమ కాలువ నుంచి వెంటనే నీటిని విడుదల చేసి పంటలను కాపాడాలని ప్రభుత్వాన్ని కోరారు. తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం అధ్యక్షుడు పోతినేని సుదర్శన్ మాట్లాడుతూ.. నల్లగొండలో జరిగే నాలుగు రోజుల మహాసభలకు దేశవ్యాప్తంగా 2,000 మంది ప్రతినిధులు హాజరవుతారని, వ్యవసాయ రంగ పరిరక్షణకు భవిష్యత్ కార్యాచరణ రూపొందిస్తామని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం స్వామినాథన్ కమిషన్ సిఫార్సులను పట్టించుకోకుండా, వ్యవసాయ రంగాన్ని కార్పొరేట్ సంస్థలకు అప్పగించే కుట్ర చేస్తోందని ఆరోపించారు. తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి తీగల సాగర్ మాట్లాడుతూ, కేంద్రం తీసుకొచ్చిన దిగుమతి సుంకాల తగ్గింపు విధానాల వల్ల పత్తి, నూనెగింజల రైతులు తీవ్రంగా నష్టపోతున్నారన్నారు. రాష్ట్రంలో 22ఏ నిషేధిత జాబితాలో ఉన్న పేద, మధ్యతరగతి రైతుల భూముల సమస్యలను పరిష్కరించాలని, ఎల్ నినో ప్రభావంతో దెబ్బతిన్న పంటలకు కరువు సహాయం ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో రైతు సంఘం జిల్లా నాయకులు ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి, వీరపల్లి వెంకటేశ్వర్లు, నారి ఐలయ్య, బండా శ్రీశైలం, ఎండి. హాశం, కందాల ప్రమీల, చిన్నపాక లక్ష్మీనారాయణ, పాలడుగు నాగార్జున, ప్రభావతి, దండపల్లి సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఇటిక్యాల ప్రాథమిక సహకార సంఘం చైర్మన్ గా మరి పెల్లి శ్రీనివాస్ గౌడ్...

**రాయికల్ అక్టోబర్ 3(అక్షర కలం): ఇటిక్యాల ప్రాథమిక సహకార సంఘం**

చైర్మన్ గా మరిపెల్లి శ్రీనివాస్ గౌడ్ నియమిస్తూ ప్రభుత్వం జీవో జారీ చేసింది..13 మంది సభ్యులతో నూతన కమిటీని ఏర్పాటు చేసింది...ఈ సందర్భంగా మరిపెల్లి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ రైతుల సహకారంతో సంఘాన్ని మరింత అభివృద్ధి చేస్తామని అన్నారు..తన నియామకానికి కృషి చేసిన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ .రేవంత్ రెడ్డి, పిసిసి అధ్యక్షుడు మహేష్ గౌడ్,మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, అడ్లూరి లక్ష్మణ్ కుమార్, స్థానిక డాక్టర్ ఎమ్మెల్యే సంజయ్ కుమార్, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు నందయ్యాలకు కృతజ్ఞతలు తెలిపారు..



# కలం పదునుకు 'ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్' బలం !

--ప్రజల పక్షాన నిలిచే జర్నలిజం వ్యవస్థ అవసరం

--తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్ శ్రీనివాసరెడ్డి

--ప్రజల పక్షాన నిలుస్తూ వృత్తి గౌరవాన్ని కాపాడాలని పిలుపు

-- అక్టోబర్ 12న సాగర్‌లో శిక్షణ

**ఉమ్మడి నల్గొండ బ్యూరో అక్షరకలం**






ప్రజల పక్షాన పని చేసే జర్నలిజం వ్యవస్థ అవసరమని రాష్ట్ర మీడియా అకాడమీ చైర్మన్ కే. శ్రీనివాసరెడ్డి అన్నారు. జర్నలిస్టులు వృత్తి గౌరవాన్ని నిలబెట్టేలా పనిచేయాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర మీడియా అకాడమీ ఆధ్వర్యంలో శనివారం నల్గొండ జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, సామాజిక మాధ్యమాలపై నిర్వహించిన ఒకరోజు వర్క్ షాప్ కు ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ మారుతున్న సాంకేతికతను అందిపుచ్చుకుని మెరుగైన జర్నలిజాన్ని ప్రజలకు అందించేందుకు, అలాగే వృత్తిపరమైన నైపుణ్యాన్ని పెంపొందించుకునేందుకు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, సోషల్ మీడియా జర్నలిస్టులకు ఉపయోగపడుతుందని, దీనిని దృష్టిలో ఉంచుకొని రాష్ట్రవ్యాప్తంగా జర్నలిస్టులకు శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగానే నల్గొండ డివిజన్ పరిధిలోని జర్నలిస్టులకు ఉద్దేశించి ఒక రోజు వర్క్ షాప్ నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. అలాగే అక్టోబర్ 12న నాగార్జునసాగర్ లో కూడా నాగార్జునసాగర్ పరిసర ప్రాంతాల జర్నలిస్టులకు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, సామాజిక మాధ్యమాలపై శిక్షణ ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు. ప్రస్తుతం జర్నలిజంలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, సోషల్ మీడియా ప్రభావం చాలా ఎక్కువగా ఉందని, దీన్ని సక్రమంగా వినియోగించుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు. ఈ సందర్భంగా చైర్మన్ పత్రిక స్వేచ్ఛ, ప్రింట్ మీడియా, ఎలక్ట్రానిక్ మీడియా, సోషల్ మీడియా, డిజిటల్ మీడియా, విస్తృతార్థాలు, వర్కింగ్ జర్నలిస్ట్, వృత్తి పరమైన జర్నలిస్టులు తెలుసుకోవాల్సిన ప్రధాన చట్టాలు, తదిత అంశాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి హాజరైన శిక్షణ సహాయ కలెక్టర్ ఎన్. శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ ఆర్టిఫిజిల్ ఇంటెలిజెన్స్ వచ్చిన తర్వాత ప్రతి పౌరుడు జర్నలిస్టులా వ్యవహరిస్తున్నారని, ఇలాంటి పరిస్థితులలో వార్తల్లో ఏది నిజం, ఏది అబద్ధమో ప్రజలకు తెలిసేలా వార్తలందించాలని, ఏఐ, సోషల్ మీడియా వాడకాన్ని ప్రతి ఒక్కరు తెలుసుకోవాల్సిన అవసరం ఉందని, ముఖ్యంగా ఇది జర్నలిస్టులకు ఎంతో అవసరమని అన్నారు. స్థానిక సంస్థల ఇన్చార్జ్ అదనపు కలెక్టర్ ప్రేమ్ కరణ్ రెడ్డి మాట్లాడుతూ ఆర్టిఫిషల్ ఇంటెలిజెన్స్ ప్రభావంతో మంచి తోపాటు, చెడు కూడా సంభవించే అవకాశం ఉందని, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సద్వినియోగం అయ్యేలా జర్నలిస్టులు కృషి చేయాలని, రిపోర్టర్లు నిరాధార వార్తలు రాయవద్దని కోరారు. ఈ సందర్భంగా ఆర్టిఫిజిల్ ఇంటెలిజెన్స్ పై టైమ్స్ అఫ్ ఇండియా ఎడిటర్ ఇన్వెస్టిగేషన్ ఉడుముల సుధాకర్ రెడ్డి, సోషల్ మీడియా పై నరసింహస్వామి లు జర్నలిస్టులకు శిక్షణ ఇచ్చారు. నల్గొండ ఆర్డిఓ వై. అశోక్ రెడ్డి, నల్గొండ జిల్లా సమాచార శాఖ సహాయ సంచాలకులు యు. వెంకటేశ్వర్లు, జర్నలిస్టు యూనియన్ అధ్యక్షులు కృష్ణారెడ్డి, మీడియా అకాడమీ చైర్మన్ ఓ ఎస్ డి రహమాన్, పి ఆర్ ఓ శైలేశ్వర్ రెడ్డి, తదితరులు ఉన్నారు.



# ప్రభుత్వ పథకాల అమలుపై ఎంపీ డీకే అరుణ దిశానిర్దేశం ;

**నారాయణపేట, అక్టోబర్,03, అక్షర కలం;**




నారాయణపేట: ప్రభుత్వ పథకాలను క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా అమలు చేసి, అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రయోజనాలు అందేలా చూడాలని పాలమూరు ఎంపీ, జిల్లా దిశ చైర్మన్ డీకే అరుణ అధికారులను ఆదేశించారు. శనివారం జిల్లా కలెక్టరేట్‌లో నిర్వహించిన దిశ కమిటీ సమావేశంలో ఆమె పాల్గొన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాల అమలు, అభివృద్ధి పనుల పురోగతిపై సుదీర్ఘంగా చర్చించారు. నిర్ణీత గడువులో పనులు పూర్తి చేస్తే తదుపరి కార్యక్రమాలకు అనుమతులు, అదనపు నిధులు లభిస్తాయని తెలిపారు. పీఎండీకేవై కార్యక్రమంలో జిల్లాకు ప్రథమ స్థాయి అవార్డు లభించడం అభినందనీయమని కొనియాడారు. సూర్యఘర్ పథకం కింద 151 రిజిస్ట్రేషన్లు నమోదు కాగా, 49 సర్వీసులు విడుదలయ్యాయి. పీఎం శ్రీ పాఠశాలల పనుల్లో 7 పనులు పూర్తయ్యాయి. జిల్లా ఆసుపత్రిలో 6,500 ఇన్‌పేషెంట్ కేసులు, 4,000 శస్త్రచికిత్సలు నిర్వహించారు. అక్షరాస్యత రేటు 49.93%గా ఉంది. ఇసుక అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేయాలని, సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని సూచించారు. భారత్‌మాల ప్రాజెక్టులో 150 కేసులు పెండింగ్‌లో ఉన్నాయని, వాటిని పరిష్కరించాలని ఆదేశించారు. సమావేశంలో జిల్లా కలెక్టర్ ప్రియాంక, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# నల్గొండ రెడ్ క్రాస్ ఎన్నికలు -- పోటెత్తిన నామినేషన్లు



ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ నల్గొండ జిల్లా బ్రాంచ్ (2026–2029) నూతన పాలకవర్గ ఎన్నికల్లో భాగంగా నామినేషన్ల పర్వం ముగిసింది. జిల్లా కలెక్టర్ పర్యవేక్షణలో, ఎన్నికల అధికారి టి. మమత సమక్షంలో శనివారం నామినేషన్ల స్వీకరణ జరిగింది. ?15 మంది మేనేజింగ్ కమిటీ సభ్యుల స్థానాలకు గాను మొత్తం 33 మంది అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేశారు. లయన్ డాక్టర్ గోలి అమరేందర్ రెడ్డి ఆధ్వర్యంలోని ప్యానెల్ నుంచి 16 మంది, ఇతరులు 17 మంది నామినేషన్లు వేసినట్లు అధికారులు తెలిపారు. నల్గొండ రెడ్ క్రాస్ చరిత్రలోనే ఇంత పెద్ద ఎత్తున నామినేషన్లు రావడం ఇదే తొలిసారి.

**ఎన్నికల తదుపరి షెడ్యూల్...**

సోమవారం: నామినేషన్ల పరిశీలన, మంగళవారం: నామినేషన్ల ఉపసంహరణ, ఈ నెల 11న: ఏకగ్రీవం కాని పక్షంలో జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ భవనంలో పోలింగ్ నిర్వహించబడుతుంది. ఎన్నికల రోజే గెలిచిన 15 మంది సభ్యులు జిల్లా రెడ్ క్రాస్ చైర్మన్, వైస్ చైర్మన్, కోశాధికారి, స్టేట్ మేనేజింగ్ కమిటీ సభ్యులను ఎన్నుకుంటారు.

## గ్రామసభలో ప్రశ్నిస్తే వ్యక్తిగత దూషణలా!

--అల్లం దేవ్ చెరువులో సర్పంచ్ భర్త తీరుపై ఆరోపణలు

--నారాయణపురం పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు

**చౌటుప్పల్, అక్షరకలం**

యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల పరిధిలోని అల్లం దేవి చెరువు గ్రామంలో నిర్వహించిన గ్రామసభలో గ్రామ సమస్యలపై ప్రశ్నించిన వ్యక్తిపై సర్పంచ్(మహిళ),భర్త వ్యక్తిగత దూషణలకు పాల్పడ్డారని ఆరోపణలు వెల్లువెత్తాయి.ఈ ఘటనపై దూషణలకు గురైన వ్యక్తి సుర్వి లింగస్వామి,తో పాటు గ్రామస్తులు కలిసి నారాయణపురం పోలీస్ స్టేషన్‌లో సర్పంచ్ భర్తపై ఫిర్యాదు చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామ సమస్యలపై సర్పంచ్ సమాధానం ఇవ్వకుండా సర్పంచ్ భర్త కలుగజేసుకుని గ్రామస్తులపై అజమాయిషి చలాయించడం జరుగుతుందని,సర్పంచ్ బాధ్యతలలో భర్త అధికారం ఏంటని గ్రామస్తులు తీవ్ర ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు.గ్రామ సమస్యలపై ప్రశ్నించడం తమ హక్కు అని,ప్రజల ప్రశ్నలకు సమాధానం చెప్పాల్సిన బాధ్యత ప్రజాప్రతినిధులపై ఉందని గ్రామస్తులు పేర్కొన్నారు.ఈ ఘటనపై పోలీసులు విచారణ చేపట్టి తగిన చర్యలు తీసుకోవాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో సుర్వి నరసింహ్మ,బాత్కాశేఖర్,ఏర్పుల రాజేష్,గుండు లింగన్న,గుండు రాజు,సుర్వి లింగస్వామి,సుర్వి రామన్జయ్య,గుండు అంజయ్య,వీరమల్ల నరసింహ్మ, సుర్వి హనుమంతు, శ్రీకాంత్, శేఖర్, లింగస్వామి, సి.హెచ్ మహేష్,గ్రామస్తులు పాల్గొన్నారు.



# రాఘవాపురం గ్రామంలో సీఎంఆర్ఎఫ్ ల చెక్కు పంపిణీ

**అక్షరకలం బిబినగర్**

భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి సహకారంతో, పిఎసిఎస్ చైర్మన్ పొట్టోళ్ళ శ్యామ్ గౌడ్ ఆధ్వర్యంలో బీబీనగర్ మండలంలోని , రాఘవాపురం గ్రామ సర్పంచ్ సిద్దగోని శ్రీకాంత్ గౌడ్ సహకారంతో గ్రామానికి చెందిన బండారి ప్రమీల కు రూ.60,000 ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కును అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రక్తని కృష్ణ, మాజీ ఉపసర్పంచ్ అంబటి చంద్రయ్య, గ్రామ శాఖ అధ్యక్షులు మేకల కుమారస్వామి, సిద్దగోని యాదగిరి, న్యాలపట్ల పాండు, బుయ్య బస్వయ్య, కోర్ని పాండు, మేకల మల్లేష్, ఉడుతల శ్రీకాంత్, బండారి బస్వయ్య, ఉడుతల సత్యనారాయణ, అంబటి మహేష్, కోర్ని గణేష్ తదితరులు పాల్గొన్నారు.



# సేవా సేతు అభియాన్ -- పీఎం సూర్య ఘర్ పథకంపై రెండవ రోజు అవగాహన కార్యక్రమం




సంగారెడ్డి ప్రతినిధి,అక్షరకలం..

శనివారం టీజీఎస్పీడీసీఎల్ , టీజీరెడకో మరియు బ్యాంకుల సంయుక్త ఆధ్వర్యంలో కేంద్ర నూతన మరియు పునరుత్పాదక ఇంధన మంత్రిత్వ శాఖ (ఎం ఏ న్ ఆర్ ఈ మార్గదర్శకాల మేరకు “సేవా సేతు అభియాన్” కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ ప్రచార కార్యక్రమం 02.10.2026 నుండి 04.10.2026 వరకు సంగారెడ్డి, పటాన్‌చెరువు ప్రాంతంలో నిర్వహించబడుతోంది. ఈ కార్యక్రమం ద్వారా ప్రజలకు సౌర విద్యుత్ వినియోగం, రూఫ్‌టాప్ సోలార్ వ్యవస్థల ఏర్పాటు మరియు పీఎం సూర్య ఘర్ పథకం ద్వారా లభించే ప్రయోజనాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశ్యం రూఫ్‌టాప్ సోలార్ వ్యవస్థల ఏర్పాటు, ప్రభుత్వ సబ్సిడీ, బ్యాంకు రుణ సదుపాయాలు మరియు పీఎం సూర్య ఘర్ పథకం ప్రయోజనాలపై ప్రజలకు విస్తృత అవగాహన కల్పించడం, అలాగే పర్యావరణహితమైన పునరుత్పాదక ఇంధన వినియోగాన్ని ప్రోత్సహించడం. ఈ ప్రచార కార్యక్రమంలో భాగంగా పటాన్‌చెరువు డి ఈ శ్రీ భాస్కర్ గారు, ఏ డి ఈ శ్రీ సంజీవ్ గారు, శ్రీ నాగరాజు గారు, శ్రీమతి కళ్యాణి గారు, శ్రీ దుర్గాప్రసాద్ గారు, ×జూజ-ాణజు శ్రీమతి ఉమారాణి గారు, డి ఈఎం ఆర్ టి శ్రీ రవీంద్ర రెడ్డి గారు, ఏ డి ఈ ఎం ఒపి శ్రీమతి మాలతి గారు, అలాగే అల్ ఏ ఈ లు,సబ్-ఇంజినీర్లు, ఓ ఒఎం సిబ్బంది, సోలార్ వెండర్లు మరియు వినియోగదారులు పాల్గొని, కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించడంలో తమ సహకారాన్ని అందించారు.

# రాంపూర్ లో ఘనంగా ఉచిత వైద్య శిబిరం - శ్రీ చక్ర హాస్పిటల్ ఆధ్వర్యంలో సేవలు








అక్షర కలం సిద్దిపేటఅక్టోబర్ 02:

సిద్దిపేట జిల్లా కేంద్రానికి చెందిన రాంపూర్ గ్రామ వాస్తవ్యులు, శ్రీ చక్ర మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ఛైర్మన్ శ్రీ నారోజు శ్రీనివాస్ చారి ఆధ్వర్యంలో రాంపూర్ గ్రామంలో ఉచిత వైద్య శిబిరం ఘనంగా నిర్వహించారు. ఈ శిబిరాన్ని హాస్పిటల్ ఛైర్మన్ నారోజు శ్రీనివాస్ చారి, గ్రామ సర్పంచ్ గోక మహిపాల్ రెడ్డి ప్రారంభించారు. ఈ శిబిరంలో డాక్టర్ నారోజు అక్షయ్ కుమార్ (యం స్ ఆర్థోపెడిక్ ), డాక్టర్ నారోజు ప్రియాంక (గైనకాలజీ), డాక్టర్ శ్రావణ్ కుమార్, సృజన్ కుమార్ (జనరల్ ఫిజీషియన్), డాక్టర్ శివ సంతోష్ బాబు, సంధ్యారాణి (దంత వైద్యులు) పాల్గొని గ్రామ ప్రజలకు వైద్య పరీక్షలు నిర్వహించి, ఉచితంగా మందులు పంపిణీ చేశారు. శిబిరంలో జ్వరం, జలుబు, దగ్గు, కీళ్ల నొప్పులు, మోకాళ్ళ నొప్పులు, ఒంటి నొప్పులు, వాంతులు, విరోచనాలు, స్త్రీ సంబంధిత సమస్యలు, పంటి సమస్యలు మరియు ఇతర జనరల్ సమస్యలకు ఉచితంగా చికిత్స అందించారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు నాంపల్లి వెంకటేష్, ఎనగందుల భాగ్యలత, ఎనగందుల నర్సవ్వ, మోటం లక్ష్మి, గ్రామ నాయకులు నారాయణమూర్తి, మురళి, శ్రీనివాస్ గౌడ్, బొల్లు తిరుపతి యాదవ్, గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన మోడల్ పాఠశాల విద్యార్థులు

మందమర్రి, అక్టోబర్ 03 అక్షర కలం:

తెలంగాణ రాష్ట్రస్థాయి ఎస్జిఎఫ్, ఎస్జిఏఎఫ్ క్రీడా పోటీలకు అండర్ 19 విభాగంలో పట్టణంలోని పిఎంశ్రీ తెలంగాణ ఆదర్శ (మోడల్) పాఠశాల, జూనియర్ కళాశాలకు చెందిన ఇద్దరు విద్యార్థులు ఎంపికయ్యారు. శనివారం పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ సారా తస్నీమ్ మాట్లాడుతూ, కళాశాలలో ఇంటర్మీడియట్ చదువుతున్న విద్యార్థులు పి లక్ష్మణ్ హ్యాండ్ బాల్ విభాగంలో, దీపక్ ఫుట్ బాల్ విభాగంలో మంచి ప్రతిభను కనబరిచి, రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారని తెలిపారు. మోడల్ పాఠశాల విద్యార్థులు క్రీడల్లో రాష్ట్రస్థాయికి ఎంపిక కావడం పాఠశాలకు, తల్లిదండ్రులకు ఎంతో గర్వకారణమన్నారు. విద్యార్థులలో దాగి ఉన్న క్రీడా ప్రతిభను వెలికితీసేందుకు పాఠశాల తరపున నిరంతరం ప్రోత్సాహం అందిస్తున్నామని తెలిపారు. రాష్ట్రస్థాయి పోటీల్లో సైతం ఉత్తమ ప్రతిభ



కనబరిచి పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. విద్యార్థుల ఎంపిక పట్ల పీటీ ఉపాధ్యాయురాలు ఎం చిన్నక్క సంతోషం వ్యక్తం చేస్తూ, విద్యార్థులు క్రమశిక్షణతో సాధన చేసి రాష్ట్రస్థాయిలో విజయాలు సాధించాలని అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# జహీరాబాద్ బస్‌స్టాండ్‌లో మదర్ బేబీ బ్రెస్ట్ ఫీడింగ్ క్యాబిన్ ప్రారంభం

## రచ్చన్నపేటలో ఘనంగా పోషణ్ మాహ్ కార్యక్రమం

సంగారెడ్డి ప్రతినిధి,అక్షరకలం..

జహీరాబాద్ బస్‌స్టాండ్‌లో తల్లులు తమ శిశువులకు ప్రశాంతమైన, సురక్షితమైన వాతావరణంలో తల్లి పాలు అందించేందుకు ఏర్పాటు చేసిన బ్రెస్ట్ ఫీడింగ్ క్యాబిన్‌ను జిల్లా సంక్షేమ అధికారి మరియు మున్సిపల్ చైర్మన్ చేతుల మీదుగా ప్రారంభించారు.

ఈ సందర్భంగా శిశువులకు తల్లిపాలు అందించడం వల్ల కలిగే ప్రయోజనాలు, శిశువు ఆరోగ్యకరమైన ఎదుగుదలలో తల్లిపాల ప్రాధాన్యతపై అవగాహన కల్పించారు. అనంతరం రచ్చన్నపేటలోని గౌరీ ప్యాలెస్‌లో పోషణ్ మాహ్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా సంక్షేమ అధికారి లలితా కుమారి ముఖ్య అతిథిగా హాజరై పోషకాహారం ప్రాధాన్యతపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా జిల్లా సంక్షేమ అధికారి మాట్లాడుతూ గర్భిణీలు, బాలింతలు, చిన్నారులకు సమతుల్యమైన పోషకాహారం అందించడం అత్యంత కీలకమని తెలిపారు. ముఖ్యంగా శిశువు జీవితంలోని మొదటి 1,000 రోజులు ఆరోగ్యకరమైన భవిష్యత్తుకు పునాది వేస్తాయని, ఈ కాలంలో తల్లి మరియు బిడ్డకు సరైన పోషకాహారం, ఆరోగ్య సంరక్షణ అందించాల్సిన అవసరం ఉందని వివరించారు. స్థానికంగా లభించే ఆకుకూరలు, కూరగాయలు, పప్పులు, చిరుధాన్యాలు మరియు ఇతర పోషక విలువలు కలిగిన ఆహార పదార్థాలను రోజువారీ ఆహారంలో భాగంగా చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో భాగంగా స్థానికంగా లభించే వివిధ రకాల పోషకాహార పదార్థాలతో ప్రత్యేక ఆహార ప్రదర్శన ఏర్పాటు చేసి, వాటిలోని పోషక విలువలు మరియు ఆరోగ్య ప్రయోజనాలను వివరించారు. “పోషకాహారం -- ఆరోగ్యకరమైన కుటుంబం -- ఆరోగ్యకరమైన సమాజం” అనే సందేశాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లే లక్ష్యంతో పోషణ్ మాహ్ సందర్భంగా జిల్లాలో విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ×జణూా సుశీల, జహీరాబాద్ వీ=ూ దశరథ్, జిల్లా కోఆర్డినేటర్ పల్లవి, జహీరాబాద్ సెక్టార్ సూపర్‌వైజర్లు, ×జణూా సిబ్బంది, బ్లాక్ కోఆర్డినేటర్, అంగన్‌వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.



# గౌరవెల్లి ప్రాజెక్టుపై మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, పొన్నం ప్రభాకర్ సమీక్ష

### భూసేకరణ, ఆర్‌అండ్‌ఆర్, పర్యావరణ అనుమతులు, కాలువల పనులు, సవరించిన అంచనాలపై ఉన్నతాధికారులతో సమీక్షా సమావేశం

అక్షర కలం సిద్దిపేట జిల్లా ప్రతినిధి అక్టోబర్ 3 :

గౌరవెల్లి రిజర్వాయర్ ప్రాజెక్టు పనుల పురోగతిపై శనివారం సచివాలయంలో నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ప్రాజెక్టుకు సంబంధించిన భూసేకరణ, పునరావాసం (ఆర్‌ఒఆర్), పర్యావరణ అనుమతులు, సవరించిన అంచనాలు, కాలువల పనులు, నీటి నిల్వలు తదితర అంశాలపై అధికారులు సమగ్రంగా వివరించారు. 2007లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి డా. వై.ఎస్. రాజశేఖర రెడ్డి చేతుల మీదుగా గౌరవెల్లి రిజర్వాయర్ ప్రాజెక్టుకు శంకుస్థాపన జరిగిందని 2013 నాటికి సుమారు 57 శాతం పనులు పూర్తయ్యాయన్నారు. అనంతరం వివిధ పరిపాలనా కారణాలతో భూసేకరణ ప్రక్రియలో జాప్యం చోటుచేసుకుందని 2023లో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత గౌరవెల్లి ప్రాజెక్టుకు అవసరమైన భూసేకరణ ప్రక్రియపై ప్రత్యేక దృష్టి సారించి, గణనీయమైన పురోగతి సాధించినట్లు అధికారులు మంత్రులకు వివరించారు. మిగిలిన భూసేకరణను కూడా వేగవంతం చేసి ప్రాజెక్టు పనులను ముందుకు తీసుకెళ్లాలని మంత్రులు అధికారులను ఆదేశించారు.

గౌరవెల్లి రిజర్వాయర్ కోసం భూములు కోల్పోయిన రైతులకు



ఎకరాకు రూ.17 లక్షల చొప్పున పరిహారం అందించేందుకు చర్యలు చేపట్టినట్లు అధికారులు తెలిపారు. భూసేకరణకు సంబంధించి పెండింగ్‌లో ఉన్న సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని మంత్రులు సూచించారు. వివాహిత కుమార్తెలకు పునరావాస ప్రయోజనాలు, పాత మరియు కొత్త ముంపు ప్రాంతాల పరిధిలోని కుటుంబాలకు సంబంధించిన అంశాలను కూడా సమావేశంలో సమీక్షించారు. గౌరవెల్లి కాలువలకు సంబంధించిన భూసేకరణ పురోగతిని కూడా మంత్రులు సమీక్షించారు. ఇప్పటికే పెద్ద మొత్తంలో నిధులు విడుదల చేసి, లబ్ధిదారులకు పరిహారం చెల్లింపులు కొనసాగుతున్నాయని అధికారులు వివరించారు. మిగిలిన భూసేకరణ ప్రక్రియను వేగవంతం చేసి కాలువల పనులకు ఎలాంటి ఆటంకాలు లేకుండా చూడాలని మంత్రులు ఆదేశించారు. గౌరవెల్లి ప్రాజెక్టుకు సంబంధించిన తాజా పర్యావరణ అనుమతుల అంశంపై సమావేశంలో చర్చించారు. సంబంధిత కేంద్ర సంస్థల మార్గదర్శకాలకు అనుగుణంగా అవసరమైన తాజా పర్యావరణ అనుమతులు పొందేందుకు ప్రభుత్వం చర్యలు చేపడుతోందని అధికారులు తెలిపారు. ఇందుకు సంబంధించిన ప్రతిపాదనలు ప్రస్తుతం పరిశీలనలో ఉన్నాయని వివరించారు. భూసేకరణ, పునరావాసం, ధరల పెరుగుదల తదితర కారణాల నేపథ్యంలో గౌరవెల్లి రిజర్వాయర్, కాలువలకు సంబంధించిన సవరించిన అంచనాలను ప్రభుత్వానికి సమర్పించినట్లు అధికారులు తెలిపారు. మిగిలిన పనులకు పరిపాలనా అనుమతులు పొందిన అనంతరం టెండర్ల ప్రక్రియ చేపట్టనున్నట్లు సమావేశంలో వెల్లడించారు. ఎంఎంఆర్ ప్యాకేజీ-3 పనులకు సంబంధించిన సవరించిన అంచనాలు, అదనపు నిర్మాణాల ప్రతిపాదనలు, భవిష్యత్ కార్యాచరణపై కూడా సమీక్ష జరిగిందన్నారు. అవసరమైన పర్యావరణ అనుమతులు, ఇతర ప్రభుత్వ అనుమతులు పొందిన వెంటనే గౌరవెల్లి రిజర్వాయర్ పనులను వేగంగా ముందుకు తీసుకెళ్లాలని నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ప్రాజెక్టుకు సంబంధించిన అన్ని పెండింగ్ అంశాలను నీటిపారుదల, రెవిన్యూ శాఖల అధికారులు సమన్వయంతో పరిష్కరించాలని సూచించారు. భూసేకరణ, పునరావాసం, అనుమతులు తదితర అంశాల్లో జాప్యం లేకుండా చర్యలు తీసుకుని ప్రాజెక్టు పనులను నిర్దేశిత లక్ష్యాల మేరకు పూర్తి చేసే దిశగా ముందుకు సాగాలని మంత్రి స్పష్టం చేశారు.

సమావేశంలో నీటిపారుదల శాఖ కార్యదర్శి ఇ. శ్రీధర్, భూసేకరణ - పునరావాస కమిషనర్ శివకుమార్ నాయుడు, ఈఎన్‌సీ జనరల్ రమేష్ బాబు, ఈఎన్‌సీ ఓఎం మధుసూదన్ రావు, జాయింట్ సెక్రటరీ కె. శ్రీనివాస్‌తో పాటు మూడు జిల్లాలకు చెందిన అధికారులు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# పరిశుభ్రతే ఆరోగ్యానికి మూలాధారం

### స్పెషల్ క్యాంపెయిన్-6 లో ఏరియా జిఎం ఎన్ రాధాకృష్ణ

మందమర్రి, అక్టోబర్ 03 అక్షర కలం:

పరిసరాల అపరిశుభ్రత వలన వ్యాధులు ప్రబలుతాయని, ఇది ఆరోగ్యంతో పాటు సమాజ ఆరోగ్యానికి సైతం హాని కలిగిస్తుందని, పరిశుభ్రతే ఆరోగ్యానికి మూలాధారమని సింగరేణి ఏరియా జిఎం ఎన్ రాధాకృష్ణ తెలిపారు. శనివారం సింగరేణి ఏరియా జనరల్ మేనేజర్ కార్యాలయ ఆవరణలో ప్రారంభమైన స్పెషల్ క్యాంపెయిన్ - 6, స్వచ్ఛ-స్వచ్ఛ భారత్ కార్యక్రమానికి జిఎం రాధాకృష్ణ ముఖ్య అతిథిగా హాజరై, కార్యక్రమాన్ని ప్రారంభించారు. ?ఈ సందర్భంగా జీఎం రాధాకృష్ణ మాట్లాడుతూ, మహాత్మ గాంధీజీ కలలు కనిన స్వచ్ఛ భారత స్వప్నాన్ని సాకారం చేసుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. గాంధీజీ కేవలం రాజకీయ స్వతంత్ర




భారతమే కాకుండా, పరిశుభ్రమైన, అభివృద్ధి చెందిన దేశాన్ని ఆకాంక్షించారని, ఆయన స్ఫూర్తితో స్వచ్ఛ తెలంగాణ లక్ష్యాన్ని సాధిస్తూ, స్వచ్ఛ భారత్ రూపకల్పనలో సింగరేణి కుటుంబాలన్నీ భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. వారానికి కనీసం రెండు గంటలు శ్రమదానం చేసి, ఇల్లు, పరిసరాలు, పని చేసే కార్యాలయాలను శుభ్రంగా ఉంచుకోవాలని తెలిపారు. మనం పాటించే పరిశుభ్రత, క్రమశిక్షణ రాబోయే భావితరాలకు మార్గదర్శకంగా నిలుస్తాయన్నారు. కార్యాలయాలు, గనులు, పని ప్రాంతాలలో ఆహ్లాదకరమైన, పరిశుభ్రమైన వాతావరణం ఉంటే ఉద్యోగుల పనితీరు, ఉత్పాదకత మెరుగవుతాయని తెలిపారు. సింగరేణి అధికారులు, ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులు పరిశుభ్రతను ఒక నిత్యకృత్యంగా మలుచుకుని, స్వచ్ఛమైన వాతావరణంలో రక్షణతో కూడిన ఉత్పత్తిని సైతం సాధించవచ్చునని ఆకాంక్షించారు. అనంతరం స్పెషల్ క్యాంపెయిన్-6 లో భాగంగా అధికారులు, ఉద్యోగులతో కలిసి స్వచ్ఛ-స్వచ్ఛభారత్ ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ఏరియా ఎస్ఓటు జిఎం జివిల్ ప్రసాద్, సింగరేణి గుర్తింపు కార్మిక సంఘం ఏఐటియుసి బ్రాంచ్ కార్యదర్శి శైలేంద్ర సత్యనారాయణ, పర్సనల్ డిజిఎం సిహెచ్ అశోక్, ఎన్విరాన్మెంట్ అధికారి కాతం వెంకట్ రెడ్డి, సీనియర్ పిఓ ఎం కార్తీక్, ఏఐటియుసి జిఎం స్థాయి స్ట్రక్చరల్ కమిటీ సభ్యుడు సివి రమణ, జిఎం కార్యాలయ పిట్ కార్యదర్శి గీతిక, జిఎం కార్యాలయ ఉన్నతాధికారులు, అధికారులు, ఉద్యోగులు సిబ్బంది పాల్గొన్నారు.

# ఈనెల 5న మామిడి గుండాల జి పి కార్యాలయం లో గ్రామ సభకు గ్రామస్తులందరూ తరలిరావాలి. -------- సర్పంచ్ ఎట్టి రమణ వీరభద్రం.

అక్షర కలం ఇల్లందు ప్రతినిధి :-

ఇల్లందు మండలం మామిడి గుండాల గ్రామపంచాయతీ పరిధి లోని 130 ఎకరాల సీలింగ్ భూములకు సంబంధించిన సమస్య పరిష్కారం విషయమై గ్రామస్తులందరూ ఈనెల 5వ తేదీన మామిడి గుండాల గ్రామపంచాయతీ కార్యాలయం లో జరిగే గ్రామసభకు తరలిరావాలని మామిడి గుండాల సర్పంచ్ ఎట్టి రమణ వీరభద్రం గ్రామస్తులకు విజ్ఞప్తి చేశారు. శనివారం ఇల్లెందు వర్కింగ్ జర్నలిస్టు ప్రెస్ క్లబ్ లొ జరిగిన విలేకరుల సమావేశంలో మామిడి గుండాల సర్పంచ్ ఎట్టి రమణ వీరభద్రం మాట్లాడుతూ ఇల్లందు మండలంలోని మామిడి గుండాలలో 130 ఎకరాల సీలింగ్ భూమి పట్టాల సమస్యకు పరిష్కారం చేస్తానని, ప్రతి అర్హుడైన రైతుకు న్యాయం చేస్తానని హామీ ఇచ్చానని దీంతో గ్రామస్తులు అందరూ నాపై నమ్మకం ఉంచి మంచి మెజార్టీతో మామిడి గుండాల కాంగ్రెస్ సర్పంచ్ అభ్యర్థిగ మంచి మెజార్టీతో గెలిపించారని తెలిపారు. గెలిచిన అనంతరం ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య,మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సంపూర్ణ సహకారంతో 130 ఎకరాల సీలింగ్ భూముల సమస్య పరిష్కారం దిశగా కార్యక్రమం ప్రారంభమైందన్నారు. ఈ నేపథ్యంలో 130 ఎకరాల సీలింగ్ భూముల విషయమై ప్రభుత్వం నుండి అధికారికంగా గెజిట్ రావడం జరిగిందన్నారు. ఇది మన మామిడికుండల గ్రామ చరిత్రలో గ్రామ ప్రజల సమిష్టి కృషికి ఒక ముందడుగు అని సర్పంచ్ ఎట్టి రమణ వీరభద్రంఅన్నారు. సర్పంచ్ గా నా హయాంలో 130 ఎకరాల సీలింగ్ భూముల సమస్య పరిష్కారం దిశగా కార్యక్రమం మొదలు కావడం సంతోషంగా గర్వకారంగా ఉందన్నారు. ఈ గెజిట్ తర్వాత సర్వే కార్యక్రమం ప్రారంభ నేపథ్యంలో ఈనెల 5న మామిడి గుండాల గ్రామపంచాయతీ కార్యాలయంలో పెద్ద ఎత్తున గ్రామసభ నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ సర్వే కార్యక్రమానికి మండల రెవెన్యూ అధికారులు హాజరై సర్వే ఎలా జరుగుతుంది,పట్టాల ప్రక్రియ ఏ విధంగా ఉంటుంది అనే విషయంపై గ్రామస్తులందరికీ పూర్తి వివరణ, అవగాహన కల్పిస్తారని ఇందుకోసం 130 ఎకరాల సీలింగ్ భూములకు సంబంధించిన రైతులు గ్రామస్తులందరూ ప్రజలు తప్పకుండా ప్రతి కుటుంబంలోని అందరూ హాజరై ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సర్పంచ్ ఎట్టి రమణ వీరభద్రం కోరారు. ఈ కార్యక్రమంలో మామిడి గుండాల జీపి ఉప సర్పంచ్ ధారావత్ రవి, పిసా కమిటీ సెక్రటరీ భూక్య హుస్సేన్, వార్డు మెంబర్లు జయప్రకాష్ నారాయణ, గౌరమ్మ,చెంచు సింధు తదితరులు పాల్గొన్నారు.



Printed, Published and Owned by Pittala Ramakrishna, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada, Nalgonda - 508 001.(Telangana) Printed at Pittala Publication, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada,Nalgonda - 508 001. (Telangana) Published at Pittala Publication, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada, Nalgonda - 508 001.(Telangana)Editor: PITTALA RAMAKRISHNA, Cell: 9396218955